APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 101 | ఆగస్టు 29 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

### నేపాల్ జలప్రళయం.. తప్పించుకున్న విశాఖ వాసులు

విశాఖపట్నానికి చెందిన పది మంది అధ్యాపకులతో నేపాల్ జలప్రళయం నుంచి బయట తప్పించుకున్నారు. సరిగ్గా వరద ప్రమాదానికి ఒక్కరోజు ముందే ఖాట్మండూ ఎయిర్పోర్ట్ నుంచి ఢిల్లీ చేరుకున్నారు. ఆగస్టు 11వ తేదీన వైజాగ్ నుంచి మానస సరోవరం యాత్రకు బయల్దేరిన వీరు.. వరద రాకముందే యాత్ర ముగించుకుని తిరుగు పయనమయ్యారు. దీంతో తమ బంధువులు క్షేమంగా ఉన్నారని ఈ యాత్రికుల కుటుంబ సభ్యులు తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు. సురక్షితంగా భారత్‌కు తిరిగి వచ్చిన విశాఖ వాసులు.. తమ తోటి యాత్రికులు ప్రమాదంలో చిక్కుకోవడంపై విచారాన్ని వ్యక్తం చేశారు. తమతో వెళ్లినవారు వరదలో గల్లంతయ్యారని వాపోయారు. తాము నేపాల్‌లో ఉన్నప్పుడు తమకు ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు కనిపించలేదని వివరించారు. తిరుగు ప్రయాణం మొదలుపెట్టిన తర్వాతే వరద బీభత్సం సృష్టించిందని తెలియడంతో ఆందోళన చెందామన్నారు. జగ్గీ వాసుదేవ్ బృందంలోని పలువురు సిబ్బంది గల్లంతయ్యారని తెలిపారు. కాగా.. నేపాల్‌లో సంభవించిన జలప్రళయం కారణంగా ఇప్పటివరకు 460 మందికి పైగా మరణించారు. సుమారు 1,500 మందికి పైగా ఆచూకీ తెలియరాలేదు. గల్లంతైన వారిలో దాదాపు 300 మంది భారతీయులుగా ఉన్నారు.

### డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా ఏపీని మారుస్తాం: మంత్రి నారాయణ

అమరావతి : డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా ఏపీని మారుస్తామని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. లెగసీ వేస్ట్ తొలగింపు, ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ల ఏర్పాటు పనులపై మంత్రి నారాయణ శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. జగన్ రెడ్డి హయాంలో వదిలి వెళ్లిన 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను పూర్తిగా తొలగిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. భూమిపైన ఉన్న వేస్ట్‌ను ఇప్పటికే పూర్తిగా తొలగించామని తెలిపారు. భూమి లోపల ఉన్న చెత్తను కూడా అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 6 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల ద్వారా ఏ రోజు చెత్తను అదే రోజు పూర్తిగా విద్యుత్‌గా మారుస్తామని మంత్రి వెల్లడించారు. ఈలోగా ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌లు నెలకొల్పుతున్నామని అన్నారు. ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి మొత్తం చెత్తను ప్లాంట్‌లకు తరలించాలని మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు.

# నేపాల్‌లో మరో జల ప్రళయం ముప్పు

నేపాల్‌ను ఇప్పటికే అతలాకుతలం చేసిన భారీ ఫ్లాష్ ఫ్లడ్స్ నుంచి కోలుకోకముందే.. మరో భారీ జల విపత్తు ముప్పు ఆ దేశాన్ని వణికిస్తోంది. ముఖ్యంగా రసువా జిల్లాలో మరోసారి ఫ్లాష్ ఫ్లడ్స్ సంభవించే ప్రమాదం ఉందని నేపాల్ ఆర్మీ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో సహాయక చర్యలను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. ఇప్పటికే 469 మంది మృతి ఆగస్టు 26న నేపాల్‌లో సంభవించిన భయంకరమైన ఫ్లాష్ ఫ్లడ్స్ తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. రసువా ప్రాంతంలో మొదలైన వరద ఉద్ధృతి భోటేకోషి, త్రిశూలి నదుల వెంట దిగువ ప్రాంతాలకు దూసుకెళ్లింది. నీటితో పాటు భారీగా మట్టి, రాళ్లు, శిథిలాలు కొట్టుకురావడంతో ఇళ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తాజా అధికారిక లెక్కల ప్రకారం.. ఈ విపత్తులో 469 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎనిమిది జిల్లాల్లో మృతదేహాలను గుర్తించారు. చిత్వాన్‌లో అత్యధికంగా 178 మంది మృతదేహాలు లభించాయి.. నవల్‌పరాసి ఈస్ట్‌లో 110, గోర్ఖాలో 44, నువాకోట్‌లో 37, ధాడింగ్‌లో 33, తనహున్‌లో 28, నావల్‌పరాసి వెస్ట్‌లో 27, రసువాలో 12 మృతదేహాలు లభించాయి మళ్లీ వరద ముప్పు ఎందుకు? హిమాలయ ప్రాంతాల్లో భారీగా నీరు, మంచు, మట్టి, రాళ్లు కదలడంతో నదుల ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచి బ్యారియర్ లేక్‌లుగా మారడం ఇప్పుడు కొత్త ప్రమాదానికి కారణమవుతోంది. వాటిలో ఒకటి నీటి ఒత్తిడిని తట్టుకోలేక పొంగిపొర్లే పరిస్థితి ఏర్పడుతుందంటే'.. అది ఒక్కసారిగా తెగిపోతే దిగువ ప్రాంతాలపై భారీ స్థాయిలో వరద విరుచుకుపడే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రసువా ప్రాంతంలో ప్రజలను ఎత్తైన, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రమాదం పెరుగుతుందన్న హెచ్చరికలతో హెలికాప్టర్ రెస్క్యూ కార్యకలాపాలను కూడా కొంతసేపు నిలిపివేయాల్సి వచ్చింది. రెస్క్యూ ఆపరేషన్‌కు తీవ్ర ఆటంకాలు ఇప్పటికే వేలాది మంది సహాయక సిబ్బంది రంగంలోకి దిగారు. నేపాల్ పోలీసుల ప్రకారం ఇప్పటివరకు 1,545 మందిని రక్షించారు. రసువా నుంచి 644 మంది, నువాకోట్ నుంచి 898 మంది, ధాడింగ్ నుంచి ముగ్గురిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే 28 మంది పోలీసు సిబ్బంది ఇంకా ఆచూకీ లేకుండా ఉన్నారు వరదల కారణంగా రహదారులు, వంతెనలు ధ్వంసం కావడం.. కొండ ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు



అనుకూలంగా లేకపోవడం.. ఇప్పుడు మరోసారి వరద ముప్పు పొంచి ఉండటంతో సహాయక చర్యలు మరింత క్లిష్టంగా మారాయి. 469 మంది ప్రాణాలను బలిగొన్న విషాదం నుంచి నేపాల్ ఇంకా కోలుకోకముందే.. మరో జల ప్రళయ ముప్పు హెచ్చరికలు రావడం ఆ దేశ ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# 'రాఖీ'తో వివాదం ముగిసినట్లేనా ?!



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీద మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుష్మిత చేసిన ఆరోపణలు ఎంత కలకలం రేపాయో అందరికీ తెలిసిందే. దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు మీడియా ముందుకు వచ్చి కొండా సురేఖను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో తన కూతురు వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని కొండా సురేఖ, తన కూతురు ప్లాన్ బి ఏంటో తెలీదని కొండా మురళి, తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, తన టార్గెట్ రేవంత్ రెడ్డి అని కొండా దంపతుల కూతురు సుష్మిత వ్యాఖ్యానించారు. కొండా సురేఖ కూతురు వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆ వివరణతో సంతృప్తి చెందని క్రమశిక్షణ సంఘం ఆమెను పదవి నుండి తప్పించాలని కాంగ్రెస్ అధిష్టానానికి సిఫారసు చేసింది. మరోవైపు కొండా సురేఖ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి చర్చలు జరిపింది. ఇదే విషయమై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా ఖర్గేను కలిశారు. అయితే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విదేశీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో సెప్టెంబరు 2న ఆయన వచ్చిన తరవాత ఈ వివాదానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరుగుతుంది. అయితే అనూహ్యంగా శుక్రవారం రాఖీ పౌర్ణమి సంధర్భంగా జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం అనూహ్య పరిణామాలకు వేదిక అయింది. మంత్రి సీతక్కతో కలిసి మంత్రి కొండా సురేఖ రేవంత్ రెడ్డికి రాఖీ కట్టడం విశేషం. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. గతంలో వివాదం చెలరేగినప్పుడు కూడా కాంగ్రెస్ పెద్దలు ఇదే నివాసంలో సమావేశమై వివాదం సమసిపోయేలా చేశారు. అయితే ఇప్పుడు కేవలం ఇద్దరు మహిళా మంత్రులు మాత్రమే రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన వారిలో ఉన్నారు. ఈ సంధర్భంగా అక్కడ రేవంత్ రెడ్డితో పాటు ఆయన సతీమణి గీత కూడా ఉండడం విశేషం. ఇటీవల వివాదం మొదలయ్యాక కొండా సురేఖ అటవీశాఖ మంత్రిగా వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అయితే ఆమె పిలుపును ఎవరూ స్వీకరించలేదు. ఒక్క మంత్రి సీతక్క మాత్రమే కొండా సురేఖ పిలుపు మేరకు మొక్కలు నాటడం గమనార్హం. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితురాలిగా మంత్రి సీతకక్కకు పేరుంది. వారి మధ్య ఉన్న అనుబంధం కూడా ప్రత్యేకమయింది. కానీ కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలను సీతక్క ఎక్కడా ఖండించలేదు. కనీసం తప్పు పట్టలేదు. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలలో కొండా సురేఖ మినహా మిగతా ప్రజాప్రతినిధుల ఫోటోలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఈ విధంగా ఉండగా, కొండా సురేఖ నేరుగా రేవంత్ రెడ్డి నివాసంలో రాఖీ కడుతూ కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మరి ఈ రాఖీతో వివాదం ముగిసినట్లేనా అన్నది వేచిచూడాలి.

# పిఠాపురం మహిళలను మరచిపోని పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఎన్ని పనుల్లో బిజీగా ఉన్నా, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నా పిఠాపురం నియోజకవర్గ ప్రజలను మాత్రం అసలే మరచిపోరు. పిఠాపురం అభివృద్ధికి నిరంతరం పని చేస్తూనే, పిఠాపురంలో మహిళల రక్షణ, సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. ఎప్పటిలాగే ఆయన నియోజకవర్గంలో వితంతు మహిళలకు తాను అండగా ఉంటానని వెల్లడించారు. రాఖీకి పవన్ నియోజకవర్గంలోని మహిళలకు ప్రత్యేక కానుకలు రాఖీ పౌర్ణమి సందర్భంగా తన నియోజకవర్గంలోని మహిళలకు ప్రత్యేక కానుకలు పంపించారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన సుమారు 1,500 మంది వితంతు మహిళలకు చీరలను రాఖీ పండుగ బహుమతిగా అందజేశారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ చీరలను పంపగా, స్థానిక జనసైనికులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమం ద్వారా వితంతు మహిళలకు సోదరుడిగా తాను ఉన్నానని భరోసా కల్పించారు. వారిలో ఆత్మస్థైర్యం నింపేలా పవన్ కుటుంబ సభ్యుడిగా, సోదరుడిగా వారిని గౌరవిస్తూ ఈ కానుకలు పంపినట్లు ఆయన వారికి తన సందేశం అందజేశారు. వారిలో ఆత్మస్థైర్యం నింపేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ కార్యకర్తలను ఆదేశించారు. మహిళలు ఈ అనూహ్య కానుకకు ధన్యవాదాలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ గతంలోనూ పిఠాపురం మహిళలకు అనేకసార్లు చీరలు, పసుపు, కుంకుమ వంటి కానుకలు అందించారు. గతంలోనూ పవన్ కళ్యాణ్ మహిళలకు బహుమతులు, చిన్నారులకు సాయం శ్రావణ మాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొనే వేలాది మంది ఆడపడుచులకు తన సొంత ఖర్చుతో చీరలు పంపిణీ చేశారు. కొన్ని సందర్భాల్లో 10 వేల నుంచి 14 వేల మంది వరకు మహిళలకు ఇలాంటి బహుమతులు అందజేశారు. అనాథ పిల్లలకు ఆర్థిక సాయం అందించడం వంటి కార్యక్రమాలు కూడా చేపట్టారు. పవన్ కళ్యాణ్ బహుమతులు.. మహిళలకు ఒక గొప్ప భరోసా పవన్ కళ్యాణ్ ఈ తరహా చర్యలు నియోజకవర్గ ప్రజలతో, ముఖ్యంగా మహిళలతో ఆయనకు ఉన్న సన్నిహిత బంధాన్ని తెలియజేస్తున్నాయి. ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే స్థానికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇలాంటి కార్యక్రమాలు నియోజకవర్గంలో మహిళలకు ఒక గొప్ప భరోసా, అందించటానికి దోహదం చేస్తాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# AI రాసిన కోడ్‌ని AIనే చెక్ చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయా?




సాఫ్ట్‌వేర్ రంగం ప్రస్తుతం ఒక అద్భుతమైన పరివర్తన దశను దాటుతోంది. అంతర్జాతీయ డెవలపర్ సర్వేలు – సాంకేతిక పరిశోధనలను పరిశీలిస్తే.. కృత్రిమ మేధ (AI) రాను రాను అత్యంత వేగంగా కోడ్ రాయగల సామర్థ్యాన్ని సాధిస్తోందని స్పష్టమవుతోంది. అయితే ఎంత వేగంగా కోడ్ ఉత్పత్తవుతుందో దాన్ని తనిఖీ చేసి సమీక్షించడం మానవ డెవలపర్లకు అంత పెద్ద అడ్డంకిగా మారుతోంది. ఈ క్రమంలోనే ఒక AI రూపొందించిన కోడ్‌ను తనిఖీ చేయడానికి వేరొక AI మోడల్‌ను ఉపయోగించడం సాధ్యమేనా? అనే లేటెస్ట్ టాపిక్ టెక్నాలజీ ప్రపంచంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సాంప్రదాయ పద్ధతిలో డెవలపర్లు ప్రతి ఒక్క లైన్ కోడ్‌ను మాన్యువల్‌గా తనిఖీ చేయడం వల్ల ప్రాజెక్టుల పురోగతి నెమ్మదిస్తోంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. భద్రతా లోపాలు.. సాంకేతిక ప్రతిబంధకాలు.. లాజికల్ మిస్టేక్స్‌ను గుర్తించడానికి ప్రత్యేకమైన సమీక్షా ఏజెంట్లను (AI రివ్యూ ఏజెంట్స్) రంగంలోకి దింపుతున్నారు. ఒక AI కోడ్ రాస్తే.. దాని నిర్మాణం – ప్రామాణికతను వేరొక ఆర్కిటెక్చర్ కలిగిన AI మోడల్ స్కాన్ చేయడం ద్వారా డెవలప్ చేసే వేగాన్ని బెస్ట్ గా పెంచవచ్చని పరిశోధనలు ధృవీకరిస్తున్నాయి. అయితే ఈ రకమైన AI-to-AI రివ్యూ విధానంలో కొన్ని తీవ్రమైన ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ఒకే విధమైన సమాచారంతో శిక్షణ పొందిన రెండు AI మోడళ్లు.. ఒకే రకమైన పొరపాటును గుర్తించలేక అది సరైనదేనని భావించే అవకాశం ఉంది. అందుకే కోడింగ్ చేసే AI దాన్ని సమీక్షించే AI వేర్వేరు ఆల్గారిథమ్‌లతో స్వతంత్రమైన నియమాల ఆధారంగా పనిచేసినప్పుడు మాత్రమే ఆ సిస్టమ్‌కు పూర్తి స్థాయి విశ్వసనీయత లభిస్తుంది. ఈ పరిణామాల కారణంగా భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ బృందాల రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. త్వరలోనే ఒక ప్రాజెక్ట్‌లో కోడర్ AI టెస్టర్ AI సెక్యూరిటీ AI వంటి పలు రకాల కృత్రిమ మేధ నమూనాలు కలిసి పనిచేసే వాతావరణం ఏర్పడుతుంది. ఇది మానవ డెవలపర్లను ప్రతి లైన్ కోడ్ రాసే సాధారణ పనుల నుంచి మినహాయించి... AI లకు కచ్చితమైన అవసరాలను సూచిస్తూ... వాటి పనితీరును పర్యవేక్షించే ఆర్కిటెక్ట్‌లుగా .. సూపర్‌వైజర్లుగా నిలబెడుతుంది. చివరికి AI ఎంత వేగంగా కోడ్ రాసి దాన్ని వేరొక AI ఎంత సమర్థవంతంగా పరిశీలించినా మానవ పర్యవేక్షణ అత్యంత కీలకం. ఏదైనా సాంకేతిక వైఫల్యం లేదా సెక్యూరిటీ లోపం తలెత్తినప్పుడు దాని బాధ్యతను AI తీసుకోలేదు. కాబట్టి భవిష్యత్తులో AI మనిషిని కోడ్ రాయడం నుంచి పూర్తిగా తొలగించకపోవచ్చు.. కానీ కేవలం కోడ్ రాసే వ్యక్తి నుంచి... AI తీసుకునే నిర్ణయాలను అర్థం చేసుకుని వాటిని సరైన మార్గంలో ధృవీకరించే వ్యక్తిగా డెవలపర్ పాత్రను మార్చడం ఖాయం.

# జగన్ కి ఉన్న నమ్మకం నేతలకు లేదా ?



వైసీపీలో ఎంతో మంది సీనియర్ నాయకులు ఉన్నారు. దశాబ్దాల తరబడి మంత్రులుగా పనిచేసిన వారు ఉన్నారు. రాజకీయంగా చూస్తే ఢక్కామొక్కీలు తిన్న నాయకులు కూడా కనిపిస్తారు. వీరంతా కాంగ్రెస్ అనే ఒక పురాతన రాజకీయ సంస్థలో చేరి నిష్ణాతులు అయి వచ్చిన వారు. దురదృష్టవశాత్తు ఉమ్మడి ఏపీ విభజన తరువాత ఏపీలో కాంగ్రెస్ మటు మాయం కావడంతో వారంతా మరో దారి లేక వైసీపీలో చేరారు. అయితే ఆ సమయంలో వైఎస్సార్ ప్రమాదవశాత్తు మరణించడంతో ఏర్పడిన సానుభూతి, జగన్ యంగ్ అండ్ డైనమిక్ గా జనంలో కొత్త నాయకత్వంతో కనిపించడం ఇవన్నీ కూడా అనుకూల పవనాలుగా మారి 2014లో వైసీపీని బలమైన పార్టీగా నిలబెట్టాయి. అయితే అధికారం దగ్గర దాకా వచ్చి మరీ వైసీపీ ఓటమి పాలు అయింది. ఇక్కడే అందరికీ ఒక సందేహం వస్తుంది. ఆనాడు వైసీపీ నుంచి నాయకులు ఎందుకు బయటకు వెళ్ళలేదు అని. అంతే కాదు వారికి వైసీపీ పట్ల ఎందుకు అంత నమ్మకం ఉందని. ఈ ప్రశ్నలకు జవాబులు కూడా ఉన్నాయి. ఓడినా జగన్ లో ఫైర్ అలాగే ఉంది. ఆయన కొత్త అయినా అసెంబ్లీకి వెళ్లారు, ప్రతిపక్ష నాయకుడిగా మూడేళ్ల పాటు విభజన ఏపీలో సమర్ధంగా పనిచేశారు. ఆ తరువాత జనంలోకి వెళ్ళి భారీ పాదయాత్ర చేపట్టారు. దానికి అనూహ్యమైన మద్దతు లభించింది. ఇక ఆనాడు కొంత మంది ఎమ్మెల్యేలు వెళ్ళిపోయినా పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు అంతా అలాగే ఉన్నారు. ప్రజలలో కూడా వైఎస్సార్ వారసుడికి ఒక్క చాన్స్ ఇవ్వాలన్న బలమైన ఆకాంక్ష ఉందని వైసీపీలో ఉన్న సీనియర్లు గ్రహించడం వల్లనే ఆ పార్టీని అట్టిపెట్టుకుని ఉన్నారు. వారి ఆశలు ధీమాలు కూడా ఫలించాయి. జగన్ 151 సీట్లతో అధికారంలోకి వచ్చారు. అయిదేళ్ల జగన్ పాలనలో మంచి పనులు జరగలేదని ఎవరూ అనరు కానీ అంతకు మించి ప్రజా వ్యతిరేక చర్యలు కూడా జరిగాయి. దానికి జగన్ అనుభవ రాహిత్యంతో పాటు ఎవరి మాటా వినకపోవడం అన్నది కూడా సీనియర్లు గ్రహించారు అని చెబుతారు. ఇక ఈ మొత్తం ఎపిసోడ్ లో వైసీపీ అధికారంలో ఉండడం చూశారు, విపక్షంలో ఉండడం చూశారు, ఇపుడు 2024 నుంచి కూడా చూస్తున్నారు. దాంతోనే సీనియర్ల మార్క్ విశ్లేషణలు ఉన్నాయని అంటున్నారు. ఏపీ రాజకీయం కూడా గతానికి భిన్నంగా ఉంది. జనసేన మెల్లగా బలమైన పార్టీగా మారుతోంది. పుబ్బలో పుట్టి మఖలో మాడే పార్టీ కాదు అని అర్థం అవుతోంది. పైగా ఏపీలో అత్యంత జనాభా శాతం కలిగిన బలమైన సామాజిక వర్గం ఈ రోజుకీ జనసేనతోనే ఉందని కూడా గ్రహిస్తున్నారు. చంద్రబాబును జగన్ ని చూసేసిన జనాలు చాన్స్ ఇస్తే పవన్ కి ఇస్తారు అని కూడా విశ్లేషణలు ఉన్నాయి. అలాగే బలమైన సామాజిక వర్గంలో తమ నుంచి సీఎం గా ఒకరు కావాలని ఉంది. ఇవన్నీ కూడా వైసీపీని మరోసారి అధికారంలోకి రానీయకుండా చేసే సెంటిమెంట్ అస్త్రాలుగానే వైసీపీలో సీనియర్లు చాలా మంది చూస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు టీడీపీలో కూడా యువ నేతగా బలమైన సారధిగా లోకేష్ అవతరించారు. లోకేష్ ప్రత్యర్థులు అనుకున్నట్లుగా పప్పు కాదని నిప్పు అని నిరూపించుకున్నారు. టీడీపీకి లోకేష్ రూపంలో బలమైన అండ ఉంది. దాంతో టీడీపీని మరో నలభై ఏళ్ళ పాటు నడిపే దృఢమైన నాయకత్వం లభించింది అని అంటున్నారు. లోకేష్ ని కూడా సీఎం గా చూడాలని జనంలోనూ ఉంది, టీడీపీలో ఉంది. మరో బలమైన సామాజిక వర్గంలోనూ ఉంది. ఇలా చూస్తే ఏపీలో ఇపుడు ఫ్రెష్ లీడర్లు ఎవరూ అంటే పవన్ లోకేష్ కనిపిస్తున్నారు అని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇంతటి పోటీ వాతావరణంలో వైసీపీ బలీయమైన పార్టీగా పోరాటాలు చేయాల్సి ఉండగా కూటమి వ్యతిరేకత తమకు అధికారాన్ని కట్టబెడుతుందని ఈ రోజుకీ భావిస్తూ ఉండడమే వైసీపీలో సైతం తలపండిన రాజకీయ నేతలను ఆలోచనల్లో పడేస్తోంది అని అంటున్నారు. అంతే కాదు వైసీపీ వ్యూహాలు లేకుండా గాలిలో మేడలు కడుతోందని కూడా భావిస్తున్నారు. అసెంబ్లీకి వైసీపీ వెళ్ళకపోవడం ఒక భారీ తప్పిదంగా వైసీపీలో కూడా అనుకుంటున్నారని చెబుతున్నారు. అలాగే రెండేళ్ళకు పైగా కాలం గడచినా అధినాయకుడు జనంతో కానీ క్యాడర్ తో కానీ నేరుగా కనెక్ట్ కాకపోవడం కూడా అంతా చర్చించుకునే పరిస్థితి ఉంది. వైసీపీకి దూరం అయిన వర్గాలను దగ్గరకు తీసే ప్రయత్నం చేయకపోవడం పార్టీని వీడిన వారిని కలుపుకుని పోయే చర్యలు చేపట్టకపోవడం కూడా సీనియర్లు గమనిస్తున్నారు అని అంటున్నారు. మొత్తం మీద వచ్చేది మనమే అని జగన్ ఎంత నిబ్బరంగా చెబుతున్నా సీనియర్లు అయితే అంతలా నమ్మడం లేదని అంటున్నారు. అందుకే బిగ్ షాట్స్ సైతం తమ దారి తాము చూసుకునేందుకు ఆలోచిస్తున్నారా అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉంది.

# బొత్స నోరు విప్పాల్సిందేనా ?

విజయనగరం జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కాంగ్రెస్ లో పుట్టిన నాయకుడు, ఆ పార్టీ నుంచే ఆయన జిల్లా కేంద్ర సహకరా బ్యాంక్ అధ్యక్ష పదవిని సుదీర్ఘ కాలం చేపట్టారు. అలాగే ఎంపీగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఎక్కువ కాలం పనిచేశారు. కాంగ్రెస్ తర్వాత బొత్స ఎంచుకున్న పార్టీ వైసీపీ. 2014 ఎన్నికల తరువాత బొత్స వైసీపీలోకి వస్తే జగన్ కూడా సమాదరించారు. ఆయన 2019లో గెలిచారు. అయిదేళ్ల పాటు జగన్ కేబినెట్ లో మంత్రి అయ్యారు. ఇక 2024 లో ఓటమి పాలు కాగానే ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా జగన్ చాన్స్ ఇచ్చారు. ఇక ఎమ్మెల్సీ అయ్యాక శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడిగా కేబినెట్ ర్యాంక్ హోదాతో కట్టబెట్టారు. ఈ రోజున వైసీపీలో కేబినెట్ ర్యాంక్ పదవి ఉన్నది ఒక్క బొత్సకు మాత్రమే. ఇలా వైసీపీ అధినాయకత్వం బొత్సకు పెద్దపీట వేస్తే బొత్స సైతం అధినాయకత్వం పట్ల పూర్తి అభిమానంతో వ్యవహరిస్తున్నారు. అంతే కాదు అంకిత భావంతో పనిచేస్తున్నారు ఈ ప్రచారం ఇపుడు ఒక్కసారిగా ఊపందుకుంది. విజయనగరం జిల్లాలోనే కాదు ఉత్తరాంధ్రాలోనూ గట్టిగా వినిపిస్తోంది. బొత్స తన బంధుగణంతో పాటు తన సన్నిహిత సహచరులందరితో కలసి జనసేన తీర్థం తీసుకోబోతున్నారు అని కూడా ఈ ప్రచారం సాగుతోంది. దానికి కారణం ఉంది. బొత్స కుమార్తె అనూష స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి పోటీ చేస్తుందని స్వయంగా ఆయనే ప్రకటించడం. విజయనగరంలో బొత్స కుటుంబానికి గట్టి పట్టు ఉంది. కానీ కూటమిగా మూడు పార్టీలు వస్తే తట్టుకుని నిలిచి గెలవడం సాధ్యమేనా అన్నది ఒక సందేహంగా ఉందిట. అంతే కాదు అధికార బలంతో అంగబలంతో దూకుడుగా వచ్చే కూటమి ముందు బొత్స కుటుంబ బలం కానీ వైసీపీ బలం కానీ సరిపోతుందా అన్నది కూడా చర్చగా ఉంది అని అంటున్నారు. దాంతో పాటుగా తన వారసులను తొలి ఎన్నికల్లోనే ఓటమి రుచి చూపించడం కంటే గెలుపు గ్యారంటీ అనిపించేలా చూసుకోవాలన్న వ్యూహం కూడా ఉందని అంటున్నారు. అందుకే ఈ రకమైన ప్రచారం ఇపుడు వచ్చింది అని అంటున్నారు. ఇక బొత్సకు మెగా కుటుంబంతో చాలా కాలంగా గట్టి బంధం ఉంది. సామాజిక వర్గం పరంగానూ చూసినా ఈ బంధం బలీయమైనదే అనిపించక మానదు, అందరికీ గుర్తుండే ఉంటుంది గతంలో ఒకసారి అసెంబ్లీ ప్రాంగణంలో బొత్స ఉంటే ఆ సమయంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ అక్కడికి వచ్చినపుడు బొత్స ఆయన వద్దకు వెళ్ళి కరచాలనం చేసి మాట్లాడారు. అదే సమయంలో బొత్స పక్కన ఉన్న మాజీ మంత్రి వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం దూరంగా మౌనంగా ఉండిపోయారు. ఇదంతా మర్యాదపూర్వకంగా పలకరింపు అని చెప్పినా అప్పట్లో దీని మీదనే చర్చించుకున్న వారు తలో విధంగా మాట్లాడుకున్నారు. ఇక చూస్తే బొత్స సొంత తమ్ముడు లక్ష్మణ రావు 2024 ఎన్నికల కంటే ముందే జనసేన లోకి వెళ్ళిన సంగతిని కూడా గుర్తు చేస్తున్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో వైసీపీ దెబ్బ తినడానికి ఈ పరిణామం కూడా కారణం అని అంటున్నారు. మరి సోదరుడిని బొత్స వారించలేదా అని అప్పట్లో కూడా చర్చ సాగింది. అయితే రాజకీయాల్లో ఎవరి దారి వారిదే అన్నట్లుగా బొత్స శిబిరం దీనిని స్పందించింది అని కూడా చెబుతున్నారు. ఇక ఇపుడు చూస్తే ఏకంగా బొత్స తో సహా



మొత్తం బంధు మిత్రుల సమూహం అంతా జనసేనలోకి వెళ్ళిపోతుంది అన్న ప్రచారం గట్టిగా సాగడంతో ఇది హాట్ టాపిక్ గా మారింది. ాశ్రీంశీ =ఝుఁ – డీలిమిటేషన్ వార్... బీజేపీ స్టెప్ ఏంటి ? అసంతృప్తి ఉందా : బొత్సకు వైసీపీ అధినాయకత్వం మీద అసంతృప్తి ఉందా అన్నది కూడా ఒక ప్రశ్నగా ముందుకు వస్తోంది. శాసన మండలిలో బొత్స ధీటుగా కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నా వైసీపీ హైకమాండ్ కి అది పెద్దగా సంతృప్తిని ఇవ్వడం లేదని కూడా అప్పట్లో ప్రచారం సాగింది. దాంతో పాటు బొత్సకు ఇంకా ఇవ్వాల్సిన రాజకీయ ప్రాధాన్యత వైసీపీలో ఇవ్వలేదని కూడా ఆయన వర్గం అంటోంది అని చెబుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే నిజంగా బొత్స వంటి బిగ్ షాట్ వైసీపీని వీడి జనసేనలోకి వెళ్తారా అన్నదే ఇపుడు అందరిలో కలుగుతున్న సందేహం. ఆయన నోరు విప్పితేనే : ఈ ప్రశ్నలకు సందేహాలకు జవాబు రావాలీ అంటే బొత్స స్వయంగా నోరు విప్పి మాట్లాడాలి అని అంటున్నారు. అయితే వేడిగా వాడిగా ఇంత పెద్ద ఎత్తున ప్రచారం సాగుతూంటే కనీస మాత్రంగా బొత్స శిబిరం వైపు నుంచి స్పందన రావడం లేదు అంటే ఇది నిజమని భావించాలా లేక కాదని లైట్ తీసుకోవాలా అన్నదే వైసీపీ శ్రేణులకు కూడా అర్థం కావడం లేదుట. మరి నిజంగా బొత్స ఆలోచనలు అలాగే ఉంటే మౌనమే జవాబు అనుకోవచ్చా అన్నది కీలక ప్రశ్న. చూడాలి మరి ఈ ప్రచారంలో పస ఎంతో. ఇది ఒట్టి గాసిప్ నా లేక భవిష్యత్తు రాజకీయానికి టీజర్ నా అన్నదే ఆలోచించాల్సి ఉంది.

వార్త

29-08-2026

# కన్నవారి కఠిన నిర్ణయం: మూడేళ్ల పసివాడిని వదిలి గోదావరిలో దూకిన దంపతులు!



మలికిపురం (జిఎస్ బి వార్త) : మనసును కలచివేసే దారుణ ఉదంతం చించినాడ బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. మూడేళ్ల పసిపాపను బ్రిడ్జ్ పైనే వదిలేసి, కన్న తల్లిదండ్రులే గోదావరి నదిలోకి దూకిన విషాద సంఘటన గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన ఘటన వివరాలు ఇలాఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన దొడ్డా సాయి (29), శిరీష (28) దంపతులు గత నెల రోజులుగా భీమవరంలో నివాసముంటున్నారు. ఏమైందో ఏమో గానీ, గురువారం రాత్రి తమ మూడేళ్ల కుమారుడితో కలిసి చించినాడ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. ద్విచక్ర వాహనాన్ని బ్రిడ్జిపై నిలిపి, చిన్నారిని బైక్‌పైనే కూర్చోబెట్టి ఆ దంపతులిద్దరూ ఒక్కసారిగా గోదావరి నదిలోకి దూకేశారు.

కంటతడి పెట్టించిన దృశ్యం: అమ్మానాన్నలు కళ్లముందే కనిపించకుండా పోవడంతో, ఆ పసివాడు ఏం జరుగుతుందో తెలియక బైక్‌పై కూర్చుని బిగ్గరగా ఏడవడం ప్రారంభించాడు. గమనించిన స్థానికులు అక్కడికి చేరుకుని బాలుడిని సురక్షితంగా ఒడిలోకి తీసుకున్నారు. తల్లిదండ్రులకై ఆ పసివాడు అల్లాడిపోతున్న తీరు చూసి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి కళ్లు చెమ్మగిల్లాయి. సమాచారం అందుకున్న మలికిపురం పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని చిన్నారిని రక్షించారు. నదిలో దూకిన దంపతుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ వార్త విన్న ఎవరికైనా గుండె తరుక్కుపోక మానదు. సమస్యలు ఏవైనా కావచ్చు... కానీ నూరేళ్ల ఆయుష్షు ఇవ్వాల్సిన కన్నతండ్రి, తొమ్మిది నెలలు మోసి కనిపెంచిన తల్లి ఇలా అర్ధాంతరంగా తమ బాధ్యతను వదిలేసి పోవడం అత్యంత దారుణం. తమ కష్టాలను తట్టుకోలేక జీవితాన్ని ముగించాలనుకున్న ఈ దంపతులు, ఏ పాపం తెలియని ఆ మూడేళ్ల పసివాడి భవిష్యత్తును ఒక్కసారి కూడా ఆలోచించకపోవడం శోచనీయం. తల్లిదండ్రులు లేని ఆ నిస్సహాయ బాలుడు ఇప్పుడు అనాథగా మిగిలిపోయాడు. తమను నమ్ముకుని ఈ లోకంలోకి వచ్చిన పిల్లలకు ప్రేమ, భద్రత ఇవ్వలేనివారు అసలు పిల్లలను ఎందుకు కనాలి? ఎలాంటి కష్టమొచ్చినా ధైర్యంగా నిలబడి పోరాడాలే తప్ప, పసిపిల్లలను ఇలా నడిరోడ్డుపై నది ఒడ్డున వదిలేసి పోవడం క్షమించరాని నేరం.

# కాకినాడ 9వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

## సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశాలు





కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆదేశాల మేరకు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ 9వ డివిజన్ పరిధిలోని రామమోహన్ రాజ్ నగర్‌లో శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాల పరిస్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. 9వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ లూటుకుర్తి మోహన్ , కాలనీ ప్రెసిడెంట్ తులసి మోహన్, తదితరులు స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పర్యటన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను స్థల యజమానులే వెంటనే తొలగించాలని సూచించారు. మున్సిపల్ హార్టికల్చర్ సిబ్బందితోనూ శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. ఆక్రమణలపై చర్యలు: రోడ్లు, డ్రైనేజీలను ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టినా, వస్తువులు ఉంచినా నోటీసులు జారీ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల పేడ, వ్యర్థాలను డ్రైనేజీల్లోకి వదిలితే జరిమానాలు విధిస్తామన్నారు. పశువులను రోడ్లపైకి వదలకుండా యజమానులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. డివిజన్‌లో తాగునీటి నాణ్యత బాగుందని, వీధి దీపాల సమస్యలపై ఫిర్యాదు అందిన 10 గంటల్లోపు పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని కోరారు. అనంతరం 9వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ లూటుకుర్తి మాట్లాడుతూ కాకినాడను 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా మార్చే లక్ష్యంతో స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వారు నగరంలోని డంపింగ్ యార్డ్‌ను తరలించినప్పటికీ, 9వ వార్డులోని అక్షర స్కూల్ ఎదురుగా, భూపతి నగర్ నుంచి దుగ్గానగర్ వెళ్లే రోడ్డుకి ఇరువైపులా కొంతమంది చెత్తను డంప్ టిడిపి ఇంచార్జ్ మోహన్ కమిషనర్ దృష్టికి . దీనివల్ల స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. గతంలో ప్రజా దర్బార్ ద్వారా ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదని గుర్తుచేశారు. దీనిపై కమిషనర్ తక్షణమే స్పందించి, అక్కడ పేరుకుపోయిన చెత్తను తరలించేందుకు టెండర్లు పిలిచి తగిన చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. సమస్యపై సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు వారికి మరియు మున్సిపల్ కమిషనర్ వారికి వార్డు ప్రజల తరపున లూటుకుర్తి మోహన్ ధన్యవాదాలు తెలిపారు అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా పర్యటనకు విచ్చేసిన కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృథ్వీ చరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయుడు, వార్డు ప్రతినిధులకు కాకినాడ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ప్రవీణ్ చంద్ర, ఏఈలు అర్జున్, రత్నవలి, కాకినాడ పార్లమెంట్ లీలా ప్రశాంతి, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, ఇతర సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ సందడి.. చిన్నారుల్లో ఉత్సాహం

## అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు



గోకవరం, ఆగస్టు 28 జీఎస్బి వార్త : దేశవ్యాప్తంగా రాఖీ పండుగ రక్షాబంధన్ తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోనూ రాఖీ పండుగ సందడి నెలకొంది. అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్లు పరస్పరం రాఖీలు కట్టుకుని ఆప్యాయతను చాటుకున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో రాఖీ పండుగపై ప్రత్యేక ఉత్సాహం కనిపించింది. రంగురంగుల రాఖీలను ఎంచుకుని తమ అన్నయ్యలకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు చిన్నారులు ఎంతో ఆనందంగా ముందుకొచ్చారు.రాఖీ కట్టిన అనంతరం అన్నదమ్ములు తమ సోదరీమణులకు బహుమతులు అందించి, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు రాఖీ కట్టే సమయంలో అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య కనిపించిన ఆప్యాయత, ప్రేమాభిమానాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సోదర సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, అనుబంధం, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను కుటుంబ సభ్యులుఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ప్రేమకు ప్రతిరూపంగా.. అనుబంధానికి గుర్తుగా.. రక్షణకు ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకోవడం విశేషంగా నిలిచింది.. పండుగ ముందు రెండు రోజులు రాఖీ కొనుగోలుతో గ్రామం లో సందడి నెలకొంది !....

# తంటికొండలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



గోకవరం ఆగస్టు 28 జీఎస్బి వార్త : గోకవరం మండలంలోని తంటికొండ గ్రామంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా దేవస్థానం వారు మహిళలు చే ఉచితసామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు సుమారు 400 మంది మహిళలు హాజరైన ఈ వరలక్ష్మీ వ్రతాలలో మహిళలందరూ భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ దేవికి పూజలు చేసి ఘనంగా వ్రతాలు ఆచరించారు ఈ కార్యక్రమంలో వ్రతాలు ఆచరించిన శ్రీ మహిళలందరికీ దేవస్థానం వారు ఉచితంగా పూజ సామాగ్రి పంపిణీ చేశారు అనంతరం మహిళలందరికీ దేవస్థానంలో ఉచిత భోజన సదుపాయం కల్పించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చిన ధర, దేవస్థానం కార్యనిర్వహణాధికారిచ ల్లా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# సోదరీమణుల అనుబంధాలను బలోపేతం చేసేది రక్షాబంధన్



గోకవరం జిఎస్పీ వార్త ఆగస్టు 28 : కుటుంబంలోని సోదర సోదరీమణుల అనుబంధాలను బలోపేతం చేసేటటువంటి పండుగ రక్షాబంధన్ పండుగని విశ్వహిందూ పరిషత్తు ప్రచార ప్రముఖ్ ఉంగరాలు ఆది విష్ణు అన్నారు. శ్రావణ పౌర్ణమి రోజున రక్షాబంధన్ పండుగను దేశవ్యాప్తంగా అన్న చెల్లెళ్లు, అక్క తమ్ముళ్లు రక్షలు కట్టుకుని సోదర ప్రేమకు నిదర్శనముగా ప్రతిజ్ఞ చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రక్షాబంధన్ ఎప్పుడు మొదలైంది అనే విషయాన్ని తెలియజేశారు. పూర్వము ద్వాపర యుగములో పంచ పాండవులు రాజసూయ యాగం చేసిన సందర్భంలో యజ్ఞము పూర్తయిన శుభ సందర్భమున శ్రీకృష్ణ పరమాత్మకు అగ్ర పూజ చేస్తూ ఉండగా దుష్టుడైన శిశుపాలుడు అడ్డు తగిలి శ్రీకృష్ణుడు అగ్ర పూజకు అర్హుడు కాదని దుర్భాసలాడుతూ ఆక్షేపిస్తాడు . అప్పటికే అనేక తప్పులు చేసిన శిశుపాలుడు ఆనాటితో 100 తప్పులు పూర్తి కావడంతో శ్రీకృష్ణ పరమాత్మ తన చక్రాయుధాని ప్రయోగించి శిశుపాలుడుని వధించిన సందర్భంలో ఆయన చేతికి గాయమై రక్తస్రావం జరుగుతూ ఉంటే అక్కడే ఉన్నటువంటి ద్రౌపదీదేవి తన చీర చెంగును చింపి పరమాత్ముని యొక్క గాయానికి రక్తస్రావం జరగకుండా రక్ష కట్టింది. అది ఈ దేశంలో మొట్టమొదటి రక్షాబంధన్.

# జ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో ఇర్రిపాకలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు దంపతులు

## 200 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు పంపిణీ చేసిన కంబాల దంపతులు





జగ్గంపేట ఆగస్టు 28: జి.ఎస్.బి వార్త : శ్రావణ శుక్రవారం, పౌర్ణమి సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని శివ కేశవుల క్షేత్రంలో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో ఇర్రిపాక మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి గంగారత్నం దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలిత కంబాల శ్రీనివాసరావు దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. శివ కేశవులను దర్శించుకుని అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతుల నెహ్రూ, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా విరాజిల్లుతున్న ఇర్రిపాక శివ కేశవుల ఆలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వాన మేరకు ఇర్రిపాక గ్రామంలో నిర్వహిస్తున్న సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు కుటుంబ సమేతంగా హాజరు కావడం జరిగిందన్నారు. శ్రావణ శుక్రవారం రోజు వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలకు తన వంతుగా బంగారు రూపులు, పట్టుచీరలు ఉచితంగా అందించాలని సంకల్పించడం జరిగిందన్నారు. హిందూధర్మ పరిరక్షణ, మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో శ్రావణమాసంలో మహిళలకు పట్టు చీరలు బంగారు రూపులు, ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, చాలా గొప్పవని, వాటిని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. మన దేశం విశ్వగురువు అన్నారు. జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో నూతన, శిథిలావస్థ, ఆలయాల అభివృద్ధికి, విద్యా, వైద్య, ఆర్థిక పరంగా కోట్ల రూపాయలు, సొంత నిధులు ఖర్చు చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు సేవలు మరువలేనివని, హిందూ ధర్మ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇర్రి పాక శివ కేశవుల పుణ్యక్షేత్రం నిరంతరం ఆధ్యాత్మిక శోభతో ప్రకాశించాలని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్షేత్రంలో సెప్టెంబర్ 4వ తేదీన అష్టలక్ష్మి గుడికి నా చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని 5వ తేదీ రామాలయం శంకుస్థాపనకు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించిన, 200 మంది మహిళలకు వరలక్ష్మి బంగారు రూపు, పట్టుచీర, పసుపు కుంకుమలను, జ్యోతుల నెహ్రూ మణి, కంబాల శ్రీనివాసరావుపద్మావతి దేవి గంగారత్నం దంపతులు పంపిణీ చేసారు...

# పెంటపల్లిలో పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



గోకవరం ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : గోకవరం మండలంలోని పెంటపల్లి గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలకు గోకవరంగ్రామానికి చెందిన పాల తీర్థపు అంజన్ మరియు పాల తీర్థపు పవన్ సోదరులు 14 వేల రూపాయలు విలువ గల కంప్యూటర్ ప్రింటర్ను గ్రామంలో గల ఎంపియుపి పాఠశాలకు మాజీ జడ్పిటిసి పాలూరి బోస్ బా బు చేతులు మీదుగా పాఠశాల హెచ్ ఎం కు అందజేయడం జరిగింది

# అక్రమ కేసులు, వేధింపులు ఆపకపోతే ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ ముట్టడిస్తాం





ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 28 : ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామంలో బాలింత మహిళ తన ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు ప్రభుత్వ డ్రెయిన్ పై ఒక పలక ఏర్పాటు చేసుకోవడాన్ని కొందరు వ్యక్తులు రాజకీయ కక్షతో అడ్డుకుంటున్నారని, రాత్రి వేళలో ఆమె ఏర్పాటు చేసుకున్న పలకలను తొలగిస్తూ తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చిర్ల జగ్గిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలింత మహిళను ఇబ్బంది పెట్టే చర్యలు, గ్రామ పెద్దలపై అక్రమ కేసులు, వైయస్సార్సీపి నాయకులపై పోలీసుల వేధింపులు, తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, గ్రామంలో సమస్యలపై ప్రశ్నించిన పెద్దలను మళ్ళీ స్టేషన్కు పిలిచి వేధించే కార్యక్రమం కొనసాగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ ముట్టడించే కార్యక్రమం చేపడతామని కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

# వెంకన్న నిత్య అన్నప్రసాద వితరణకు విరాళాలు



ఆత్రేయపురం ( జీఎస్ బి వార్త) ఆగస్టు 28 : కాకినాడ వాస్తవ్యులు పణంగిపల్లి వెంకట సీతాపతి రావు శ్రీమతి కృష్ణ కుమారి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 101116/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు. ఆత్రేయపురం మండలం రాజవరం వాస్తవ్యులు కందుకూరి సూర్య తేజ, శ్రీమతి సౌమ్య సుందరి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ? 51,116/-రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.

# మున్సిపల్ కార్మికుల మధ్య సోదరభావాన్ని పెంపొందించేదే రాఖీ పండుగ

## తాటిపాక మధు - ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు





రాజమహేంద్రవరం, ఆగస్ట్ 28: జి ఎస్ బి వార్త : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాజమండ్రి సిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సోదరీలతో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా స్థానిక తాడితోట వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దానాల దుర్గమ్మ, సిటీ ప్రధాన కార్యదర్శి కాకి శారద, జిల్లా ఉపాధ్యక్షులు పి పోలమ్మ, సరస్వతి యువ మహిళా తేజ తదితర మహిళా మున్సిపల్ కార్మికుల తమ తోటి కార్మికులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిటీ అధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. కార్మికుల మధ్య కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సోదరభావంతో ఐక్యంగా ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. నగర ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రతిరోజూ విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు మరింతగా పట్టించుకోవాలని కోరారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మెరుగైన వేతనాలు అందించాలని, కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రాఖీ పండుగ స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, మహిళా కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహర్షి సాంబమూర్తి దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : స్థానిక కల్పన సెంటర్ మహర్షి సాంబమూర్తి దివ్యాంగుల ఆశ్రమపాఠశాలలో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ వివేకానంద క్లబ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులతో క్లబ్ ప్రతినిధులు రాఖీలు కట్టించుకున్నారు. అనంతరం విద్యార్థినులకు అలంకరణ వస్తువులు, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై వనం శ్రీనివాసరావు, వైస్ గవర్నర్-3 అలై చిట్టూరి వరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాఖీ అనేది కేవలం దారం మాత్రమే కాదని, జీవితాలను శాశ్వతంగా ముడివేసే గొప్ప భావోద్వేగమని పేర్కొన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనురాగానికి, ఆప్యాయతలకు ఇది ఒక అందమైన నిదర్శనమని తెలిపారు. గత 16 సంవత్సరాలుగా ఇదే ఆశ్రమ పాఠశాలలో నిరంతరాయంగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహిస్తున్న వివేకానంద క్లబ్ సభ్యుల సేవాభావాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ చైర్మన్ ఉ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ అలై కె. సతీష్, శ్రీ పద్మారామ్ ఎల్.ఎం.ఎఫ్ క్లబ్ ట్రెజరర్ అలై కొమ్మన తాతారావు, డిస్ట్రిక్ట్ అడ్మిన్ సెక్రటరీ అలై బాలా త్రిపుర సుందరి, క్లబ్ సభ్యులు అలై వనం సత్యప్రియ, వెంకటరమణ, కుమారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.







# గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనం చేసి ఎన్నికలు నిర్వహించాలి

## సీపీఎం డిమాండ్ - కలెక్టరేట్ వద్ద ఇంటింటి ప్రచార కరపత్రం ఆవిష్కరణ



కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ పరిధిలోని ఆరు గ్రామాలను వెంటనే కాకినాడ నగరపాలక సంస్థ (కార్పొరేషన్) లో విలీనం చేసి ఎన్నికలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని సీపీఎం డిమాండ్ చేసింది. విలీన గ్రామాల నిరవధిక ఉద్యమంలో భాగంగా ఆరు గ్రామాల్లో చేపట్టే ఇంటింటి ప్రచారానికి సంబంధించిన కరపత్రాన్ని స్థానిక కలెక్టరేట్ వద్ద పార్టీ రూరల్ కమిటీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమలశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజా సేవకుడు ఎస్.ఆర్. శంకరన్ ఆశయాలకు అనుగుణంగా ఈ ఉద్యమాన్ని నడుపుతున్నామని, ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. పదిహేనేళ్లుగా ఎన్నికలు లేకపోవడం అన్యాయం ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది పేపకాయల రామకృష్ణ మాట్లాడుతూ, పదిహేనేళ్లుగా ఈ గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. నగర సమగ్రాభివృద్ధికి గ్రామాల విలీనం ఎంతో కీలకమని, విలీనాన్ని ఏ పార్టీ వ్యతిరేకించకపోయినా ప్రక్రియ పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సామాజిక కార్యకర్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ, సీపీఎం చేస్తున్న ఈ నికరమైన పోరాటం వల్లే రాబోయే ఎన్నికల నాటికి విలీన ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలను చైతన్యపరిచేందుకు వేలాది కరపత్రాలను ఆరు గ్రామాల్లోని ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు సీపీఎం నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ వివరించారు. కార్యక్రమానికి ముందుగా ఎస్.ఆర్. శంకరన్ విగ్రహానికి ఎం. రామ్మోహన్, టి. నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దింశెట్టి రామకృష్ణ సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, పార్టీ నాయకులు టి. రాజా, జుత్తుగ శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, జోగా అప్పారావు, ఏవీ కృష్ణాజీ, ఆర్ఎస్పీ నాయకులు సతీష్, నాని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఓయూ ప్రకారం సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లించాలి

## జీజీహెచ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా




కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్), రంగరాయ వైద్య కళాశాల (ఆర్ఎంసీ)ల్లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఒప్పందం (ఎంఓయూ) ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జీజీహెచ్ మెయిన్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సీఐటీయూ నగర కో-కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ, శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ 2025 జూన్ 1 నుంచి ఇక్కడ సేవలు అందిస్తోందని తెలిపారు. నిబంధనల ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తూ ఒక్కో సెక్యూరిటీ గార్డుకు నెలకు ?13,960 వేతనం ఇవ్వాల్సి ఉండగా, కేవలం ?12,099 మాత్రమే చెల్లిస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎప్పటినుంచో అమలవుతున్న క్యాజువల్ లీవులను రద్దు చేశారని, ఏదైనా అత్యవసర సెలవు పెడితే రోజుకు ?450 చొప్పున జీతంలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. వేతన రశీదులు (పే స్లిప్పులు) కూడా ఇవ్వడం లేదన్నారు. తమ హక్కుల సాధన కోసం సంఘంగా ఏర్పడినందుకు కొందరు గార్డులను అక్రమంగా తొలగించారని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీసీఎల్ సమక్షంలో చర్చలు జరిపి వారిని తిరిగి విధుల్లోకి తీసుకున్నందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో జరగనున్న హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సెక్యూరిటీ గార్డుల సమస్యలపై చర్చించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ యాజమాన్యం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు లంకే ధర్మ, సేరు దుర్గ, ఎస్. సోమరాజు, చెక్క ధర్మారావు, షఫీ ఖాన్, ఆదినారాయణ, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పోరాట అమరవీరులకు ఘన నివాళి

## ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలి : వామపక్షాల డిమాండ్




కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగిన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరులకు వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ ఎదుట ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, జి. బేబీరాణి, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జె. వెంకటేశ్వర్లు, గుబ్బల ఆదినారాయణ తదితరులు అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి నాటి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట ప్రజలపై పెనుభారాలు మోపిందని గుర్తుచేశారు. దానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమంపై బషీర్‌బాగ్‌లో ప్రభుత్వం జరిపించిన కాల్పుల్లో ముగ్గురు అమరులవ్వగా, వందలాది మంది గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మహత్తర పోరాట ఫలితంగానే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు జంకాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సర్ ఛార్జీల పేరుతో దొంగదారిన ప్రజలపై భారాలు వేస్తున్నారని నాయకులు మండిపడ్డారు. పాలకుల తీరు కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చేలా ఉందని విమర్శించారు. ప్రజలకు భారంగా మారిన ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సోలార్ పేరుతో తీసుకొస్తున్న స్మార్ట్ మీటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, అమరవీరుల స్ఫూర్తితో వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు, సామాజిక కార్యకర్త దూసర్లపూడి రమణరాజు, ప్రజానాట్యమండలి నాయకుడు జుత్తుగ శ్రీనివాస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఆర్. రఘువులు, ఎం. సత్తిబాబు, వి. ఎల్లారావు, సీపీఎం నాయకులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకృష్ణచైతన్య మిషన్ ఆశ్రమంలో బలరామ జయంతి

## -భక్తి శ్రద్ధలతో గోపూజా కార్యక్రమం

**రాజమహేంద్రవరం, ఆగస్టు 28** :ఆర్యాపురం శ్రీ కృష్ణ చైతన్య మిషన్ అండ్ ఆశ్రమం శ్రీ గౌరాంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రవారం బలరామ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 9 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగింది. గోవులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా భావించాలని కోరారు. శ్రీ కృష్ణ చైతన్య మిషన్ అండ్ ఆశ్రమం వ్యవస్థాపక



ఆచార్యులు శ్రీల భక్తి వైభవ పూరీ గోస్వామి వారి ఆశీస్సులతో, భక్తి కంకణ బన మహారాజ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఈ మహోత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గోపూజ, బలరామ జయంతి జరిగింది. ఆశ్రమాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలతో అందంగా అలంకరించారు.ప్రతీ ఏటా ఇక్కడ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతీరోజు సాయంత్రం శ్రీ రాధాకృష్ణుల ఊయల ఉత్సవం, హరినామ సంకీర్తన నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్దత్తున తరలివచ్చి జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరిస్తున్నారని ఆశ్రమ ఇన్‌ఛార్జ్ హరిదాస్ బ్రహ్మచారి తెలిపారు. భక్తుల రాకతో ఆలయంలో సందడి నెలకొంది.

# ఖరీఫ్ సాగుకు నీరు, ఎరువుల కొరత రానీయొద్దు

## జడ్పీ సర్వసభ్య సమావేశంలో నిర్ణయం






కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సాగునీరు, ఎరువుల కొరత లేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో వ్యవహరించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం కాకినాడలోని జీఎంసీ బాలయోగి జడ్పీ సమావేశ మందిరంలో చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు, పేరాబత్తుల రాజశేఖరం, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, కోనసీమ జిల్లా డీఆర్వో వి. సుబ్బారావు, ఐటీడీఏ ఏవో రమణ, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, వివిధ మండలాల జడ్పీటీసీలు, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఐదేళ్ల ప్రస్థానం సంతృప్తికరం: జడ్పీ చైర్మన్ 2021లో ఏర్పడిన ఉమ్మడి పాలకవర్గానికి ఇదే చివరి సర్వసభ్య సమావేశమని చైర్మన్ వేణుగోపాల రావు తెలిపారు. గత ఐదేళ్లలో 21 సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగామని పేర్కొన్నారు. జడ్పీటీసీలు, ఎంపీపీల గౌరవ వేతనం, పెండింగ్ బిల్లుల బకాయిలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే చెల్లిస్తామని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 24తో ముగియనున్న పదవీకాలాన్ని పురస్కరించుకుని త్వరలోనే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం, సాగునీటిపై కలెక్టర్ దిశానిర్దేశం రైతులను క్రమంగా రసాయన ఎరువుల నుంచి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం జిల్లాలో 7,000 హెక్టార్లలో ప్రకృతి సాగు జరుగుతోందని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఏలేరు ఆయకట్టు కింద 53 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, పోలవరం ఎల్ఎంసీ పనులు పూర్తయితే భవిష్యత్తులో సాగునీటి కష్టాలు పూర్తిగా తీరతాయని పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి పిలుపు పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం సూచించగా, సాగునీటి కాలువలపై ఉన్న ఆక్రమణలు, అనధికార కల్వర్టులను వెంటనే తొలగించాలని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు కోరారు. ఈ సమావేశంలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, జలజీవన్ మిషన్ కుళాయిలు, పారిశుధ్యం, ఆభా ఖాతాలు, పీహెచ్‌సీలలో వైద్యుల నియామకం, పాఠశాలల మౌలిక వసతులు వంటి పలు అంశాలపై జడ్పీటీసీలు లేవనెత్తిన సమస్యలను నమోదు చేసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# ఎమ్మెల్యే కొండబాబుకు రాఖీ కట్టిన సీవీఏపీ బృంద సభ్యులు




కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ సిటీ నియోజకవర్గ శాసనసభ్యులు, సీవీఏపీ చైర్మన్ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)కు సీవీఏపీ (జవాబ్రా) బృంద సభ్యులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సీవీఏపీ మహిళా బృంద సభ్యులు మేచినేని దివ్యరాణి (యువ వృత్తి నిపుణురాలు), బండారు జ్యోతి సుష్మ, వడ్డి సూర్యకుమారి, నంబారు సాయి పూజ, ఎం.డి. షబీనా ఆయనకు రాఖీలు కట్టారు. అనంతరం ఎమ్మెల్యే వారికి ఆశీస్సులు అందించి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ నియోజకవర్గ ప్రత్యేక అధికారి (సీవీఏపీ--2047) మరియు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ అదనపు డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, కాకినాడ నగర సహాయక సెటిల్‌మెంట్ అధికారి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పి--4 కాంట్రిబ్యూషన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష

## కాకినాడ నగర సమగ్ర ప్రగతికి ప్రజా భాగస్వామ్యం కీలకం




కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్వర్ణాంధ్ర కోసం మన 10 సూత్రాలు' ప్రణాళికలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గంలో చేపట్టిన పీ--4 (పీపుల్--పబ్లిక్--ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) కాంట్రిబ్యూషన్ పురోగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి శుక్రవారం జరిగిన ప్రత్యక్ష జూమ్ సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ (జవాబ్రాఖ) చైర్మన్ వనమాడి కొండబాబు, అధికారులు పాల్గొన్నారు. సమాజంలోని వివిధ వర్గాల భాగస్వామ్యంతోనే కాకినాడ నగరాన్ని సమగ్రంగా తీర్చిదిద్దడం సాధ్యమని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, నిపుణుల వనరులు మరియు నైపుణ్యాలను అభివృద్ధి కార్యక్రమాలకు అనుసంధానించాలని సూచించారు. కాకినాడ నగరంలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి పీ--4 ద్వారా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో చర్చించారు. ఈ జూమ్ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి (జవాబ్రా 2047) డ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్జీఎస్‌డబ్ల్యూ ఏడీసీ కె. శ్రీనివాస్, ఏఎస్ఓ అప్పలరాజు, సీవీఏపీ బృంద సభ్యులు దివ్యరాణి, జ్యోతి సుష్మ, సూర్య కుమారి, సాయి పూజ, షబీనా తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణకు రాఖీ కట్టిన టీడీపీ నేత లీలా ప్రశాంతి

కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని టీడీపీ కాకినాడ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి నగర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 9వ డివిజన్ పర్యటనకు విచ్చేసిన నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణకు ఆమె స్వయంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృథ్వీ చరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయుడు, 9వ వార్డు ఇన్‌చార్జ్ మోహన్, లీలా మోహన్‌తో పాటు తోటి సోదరులందరికీ ఆమె రాఖీలు కట్టారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధన్ విశిష్టతను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకుంటూ, డివిజన్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు



# బాలుడిపై వేధింపుల ఘటనపై సమగ్ర విచారణ

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి



కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : బాలల భద్రత, హక్కుల పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, బాలుడిపై వేధింపుల ఆరోపణల ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరుపుతున్నామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ బెంచ్ సమావేశంలో బాధిత బాలుడితో పాటు సంబంధిత అధికారుల నుంచి వివరాలను సేకరించారు. అలాగే నూకరాజు కుటుంబం ఆత్మహత్య పూర్వాపరాలపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిందితుడు సాదిక్ ఖాన్ తనపై పలుమార్లు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా, విషయాన్ని బయటకు చెబితే టెర్రరిస్టుగా చిత్రీకరిస్తానని బెదిరించినట్లు బాలుడు వాంగ్మూలం ఇచ్చాడని తెలిపారు. దీనిని అత్యంత తీవ్రమైన అంశంగా పరిగణించి, బాలుడికి అవసరమైన రక్షణ, మానసిక స్థైర్యాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.?గత పాఠశాలల వివరాల సేకరణ: నిందితుడు గతంలో పనిచేసిన పాఠశాలలు, విద్యా సంస్థల యాజమాన్యాల పూర్తి వివరాలను విద్యాశాఖ ద్వారా సేకరించాలని ఆదేశించారు. ఆయా సంస్థల్లో విద్యార్థుల భద్రతా నిబంధనల అమలు, గతంలో వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక కోరారు.అందుబాటులో ఉన్న ఆధారాలు, వాంగ్మూలాలను క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తును చట్టపరంగా వేగవంతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. సదరు వ్యక్తిపై గతంలో తీసుకున్న క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన వార్తలపై అధికారిక రికార్డుల ద్వారా వాస్తవాలను నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు.?ఈ సమీక్షా సమావేశంలో డీఈవో పి. రమేష్, సమగ్ర శిక్ష ఏపీసీ వి.వి. సత్యనారాయణ, టీఎస్‌డీవో సతీష్ కుమార్, ఉప విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, ప్రభాకర్ శర్మ, ఎంఈవో సుబ్బారావు, ఐసీడీఎస్ అధికారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై అపోహలు తొలగించాలి




కాకినాడ సిటీ ఆగస్టు 28 జి ఎస్ బి వార్త : ప్రజలలో నేత్రదానంపై ఉన్న అపోహలు తొలగించి నేత్రదానాన్ని ప్రోత్సహించేలా అవగాహన కల్పించాలని మాక్సీ విజన్ కు చెందిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ రూపేష్ చౌదరి,డాక్టర్ అమృత,డాక్టర్ ప్రదీప్ కుమార్ లు అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, (ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ ఆధ్వర్యంలో కాకినాడ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు అధ్యక్షతన శుక్రవారం నందు స్థానిక మేక్సీ విజన్ కంటి హాస్పిటల్ ఆవరణలో నేత్రదానంపై అవగాహన సదస్సు జరిగినది.ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రూపేష్ చౌదరి మాట్లాడుతూ మనదేశంలో ప్రతి ఏడాది ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తారని,1985 నుండి మన దేశంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ సౌజన్యంతో దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. డాక్టర్ అమృత మాట్లాడుతూ కంటి నల్లగుడ్డ దెబ్బతినడం (కార్నియల్ అంధత్వం) వల్ల చూపు కోల్పోయిన వారికి నేత్రదానం ద్వారా మళ్ళీ చూపు ప్రసాదించవచ్చనే అవగాహనను ప్రజల్లో కల్పించడమే దీనిముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. నేత్రదానంపై యువతలో విద్యార్థుల్లో చిన్నతనం నుంచే అవగాహన పెంపొందించు కోవాలని,అపోహలు తొలగించి నేత్రదానాన్ని ప్రోత్సహించాలని అన్నారు. మాట్లాడుతూ మరణం తర్వాత తమ కళ్ళను దానంచేసి ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపడాన్ని నేత్రదానం అంటారని.వయస్సు, లింగభేదంతో సంబంధం లేకుండా ఎవరైనా నేత్రదానం చేయవచ్చు అని తెలిపారు. కంటిలోని కార్నియాను మాత్రమే సేకరిస్తారని, ఇది కేవలం 15 నుండి 20 నిమిషాలలో పూర్తయ్యే సులభమైన ప్రక్రియ, ఒక వ్యక్తి మరణించిన 4 నుండి 6 గంటలలోపు నేత్రాలను సేకరించాల్సి ఉంటుందని, కళ్ళద్దాలు వాడుతున్న, శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న, మధుమేహం, రక్తపోటు ఉన్నవారు కూడా నేత్రదానం చేయడానికి అర్హులేఅని, ఎయిడ్స్, హెపటైటిస్.బి,సి లేదా రేబీస్, సెప్టీసేమియా, ల్యుకేమియి వంటి వ్యాధులతో మరణించిన వారి కళ్ళను తీసుకోరని తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు మాట్లాడుతూ ఈ ఏడాది అందరూ "కార్నియల్ అంధత్వాన్ని నివారించడం, అపోహలను తొలగించడం మరియు స్వచ్ఛంద నేత్రదానాన్ని ప్రోత్సహించడం" అనే అంశంతో ప్రజలకు అవగాహన కల్పించి నేత్రదానంపై ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను, అపోహలను తొలగించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా కృషిచేద్దామని అన్నారు.హాస్పిటల్ సెంట్రల్ హెడ్ ప్రదీప్ కుమార్ పీఎంపీల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు కోన చిన్నారావు, జిల్లా అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ మూర్తి,జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా, జిల్లా కోశాధికారి కె శ్రీనివాసరావు, కాకినాడ మండల కార్యదర్శి రవికుమార్, కోశాధికారి ఎస్వీ రామారావు,క్లస్టర్ హెడ్ శివకుమార్ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఈగల్ టీమ్ జిల్లా అధికారి వెంకటేశ్వరరావు మాధకద్రవ్యాలు వాడడం వలన యువత వారి జీవితాలను ఏవిధంగా నాశనం చేసుకుటున్నారు.మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు ఏమి చేయాలో అవగాహన కల్పించారు.

# వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన

ఆలమూరు, **ఆగస్టు 28** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ సంస్థ నేతృత్వంలో గొర్రెల శ్రీనివాస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా గురువారం మండల కేంద్రమైన ఆలమూరు, కొత్తూరు సెంటర్, మడికి ప్రధాన కూరగాయల మార్కెట్ సర్కిల్ నందు వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు , చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో గొర్రెల శ్రీనివాస్ కళాజాత బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, దిశ సిఎస్ఓ బుజ్జి బాబు, లింక్ వర్కర్ స్కీమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సినీ కబుర్లు

## లెజెండ్రీ సింగర్ ఎం.ఎస్.సుబ్బలక్ష్మి బయోపిక్ లో స్టార్ హీరోయిన్..




గత కొన్ని సంవత్సరాలుగా తెరపై పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు, క్రీడారంగాలకు చెందిన గొప్ప వారి బయోపిక్ లు తెరపై దర్శనం ఇస్తున్న విషయం తెలిసిందే. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత కథలు మళ్ళీ తెరపై కదలాడుతూ.. వారికి జీవం పోస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎంతోమంది దివంగత సెలబ్రిటీల బయోపిక్ లు ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా వారికి తెలియని ఎన్నో విషయాలను అందరికీ తెలియజేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఒకప్పుడు తన అద్భుతమైన సంగీతంతో, గాత్రంతో శ్రోతలను అలరించిన లెజెండ్రీ సింగర్ ఎం.ఎస్.సుబ్బలక్ష్మి బయోపిక్ రాబోతోంది అంటూ గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. పైగా తెరపైకి కొంతమంది హీరోయిన్ల పేర్లు కూడా వినిపించాయి. కానీ ఇప్పుడు ఎట్టకేలకు ఒక స్టార్ హీరోయిన్ ని మేకర్స్ ఫైనల్ చేశారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఎంఎస్ సుబ్బలక్ష్మి పాత్రలో రష్మిక మందన్న.. ఈ మేరకు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్న సమాచారం ప్రకారం.. ఎం.ఎస్. సుబ్బలక్ష్మి బయోపిక్ లో ప్రముఖ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న లీడ్ రోల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ కథకు సంబంధించిన చర్చలు కూడా పూర్తయ్యాయట. జెర్సీ, మళ్ళీరావా, కింగ్ డమ్ లాంటి ఎమోషనల్ కథలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ బయోపిక్ ను తెరకెక్కించబోతున్నట్లు సమాచారం.. నిజానికి ఈ సినిమాలో ఎం.ఎస్.సుబ్బలక్ష్మి పాత్ర ఎవరు చేస్తే బాగుంటుందని తర్జనభర్జన పడ్డారట మేకర్స్. పైగా సాయి పల్లవి అయితే బాగుంటుందని కూడా ఆలోచించారట. కానీ ఆమె ప్రస్తుతం హిందీ రామాయణ సినిమాలో బిజీగా ఉండడంతో ఈ పాత్ర నుండి వైదొలిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రష్మిక మందన్నాను సంప్రదించగా ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. నిర్మాతగా అల్లు అరవింద్.. ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ ను తెరపైకి తీసుకురావడానికి గీత ఆర్ట్స్ బ్యానర్ అధినేత అల్లు అరవింద్ బన్నీ వాసు చిత్రానికి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. కన్నడ నిర్మాత రాక్ లైన్ వెంకటేష్ కూడా సంయుక్తంగా ఈ సినిమాను కలిసి నిర్మిస్తూ ఉ ఒడడం గమనార్హం. మొత్తానికైతే ఎం .ఎస్.సుబ్బలక్ష్మి బయోపిక్ పాత్రలో రష్మిక మందన్న పేరు వినిపిస్తుండడంతో ఆమె ఒదిగిపోతుందని కొంతమంది కామెంట్లు చేస్తున్నారు. రష్మిక మందన్న ఎంపికపై సోషల్ మీడియాలో కామెంట్స్.. మరోవైపు సుబ్బలక్ష్మి పాత్ర కోసం ఎంపిక చేశారు అంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో నేటిజన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఈ బయోపిక్ కోసం మొదటి ఎంపిక సాయి పల్లవి కదా.. ఆమె ఎక్కువ పారితోషకం అడిగి ఉండవచ్చు లేదా ఈ ఐకానిక్ పాత్రను దక్కించుకోవడానికి రష్మిక తన పలుకుబడిని ఉపయోగించి ఉండవచ్చు అని భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ పాత్రలో రష్మిక న్యాయం చేసి, ఆమెపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టాలని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. రష్మిక మరొకవైపు మైసా చిత్రంతో పాటు తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి రణబాలి అనే చిత్రంలో కూడా నటిస్తోంది.

## బిగ్ బాస్ 10లోకి 'చెన్నై లవ్ స్టోరీ' నటుడు.. రెమ్యూనరేషన్ ఎంతంటే?



భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులకు మంచి ఎంటర్టైన్మెంట్ అందిస్తూ.. దూసుకుపోతున్న ఏకైక రియాలిటీ షో బిగ్ బాస్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఇప్పటికే తెలుగులో 9 సీజన్లు దిగ్విజయంగా పూర్తి కాగా.. పదవ సీజన్ కి సర్వం సిద్ధమయ్యింది. సెప్టెంబర్ 6వ తేదీ నుంచి గ్రాండ్గా బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 షోని ప్రారంభించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరొకవైపు సామాన్యులను హౌస్ లోకి పంపించడానికి అగ్నిపరీక్ష సీజన్ 2 కూడా మొదలైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 25 వేలకు పైగా దరఖాస్తులు సామాన్యుల నుంచి రాగా.. అందులో 70 మందిని ఎంపిక చేసి , అగ్నిపరీక్ష షోలో 15 మందిని ఫైనల్ చేసి , వీరిని బిగ్ బాస్ స్టేజ్ పైకి పంపిస్తారు. ఇక అందులో ఆరుగురిని హౌస్ లోకి పంపించబోతున్నారు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 10లోకి చెన్నై లవ్ స్టోరీ నటుడు.. ఇదిలా ఉండగా హౌస్ లోకి వెళ్లబోయే కంటెస్టెంట్లు వీళ్లే అంటూ పెద్ద ఎత్తున ఒక లిస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం తెలిసిందే . ఇప్పటికే ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ నుంచి కమెడియన్ ఆటో రాంప్రసాద్, మరో కమెడియన్ పొట్టి నరేష్ హౌస్ లోకి వెళ్లబోతున్నారని , జబర్దస్త్ నుంచి వీరిద్దరూ ఫైనల్ అయ్యారంటూ వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇక మరొకవైపు చెన్నై లవ్ స్టోరీ నటుడు కూడా హౌస్ లోకి వెళ్ళబోతున్నారని, ఆయన రెమ్యూనరేషన్ డీటెయిల్స్ కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. రెమ్యూనరేషన్ ఎంతంటే? తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న న్యూస్ ప్రకారం.. ఇటీవల కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన సూపర్ హిట్ మూవీ చెన్నై లవ్ స్టోరీ మూవీలో కనిపించిన నటుడు ఆదిత్ అరుణ్ బిగ్ బాస్ సీజన్ 10 లోకి వెళ్లబోతున్నట్లు సమాచారం . ముఖ్యంగా నిర్వాహకులు ఇప్పటికే ఆయనను సంప్రదించగా.. హౌస్ లోకి వెళ్లడానికి ఆయన కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇకపోతే ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడలేదు.. వైరల్ చేస్తున్న అభిమానులు.. ఇదిలా ఉండగా మరొకవైపు బిగ్ బాస్ సీజన్ 10 లోకి వెళ్ళబోతున్న చెన్నై లవ్ స్టోరీ నటుడు ఆదిత్ అరుణ్ కి రెమ్యూనరేషన్ ఎంత ఇవ్వబోతున్నారు అనే కామెంట్లు కూడా వ్యక్తం అవ్వగా.. సినిమాలలో ఆయన క్రేజ్ ను బట్టి సుమారుగా వారానికి రెండు లక్షల వరకు ఒప్పందం తీసుకున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే గనుక 100 రోజులు హౌస్ లో ఉండి టైటిల్ గెల్చుకోవాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. తుది వివరాలు తెలిసేది ఆరోజే.. ఇకపోతే ఎప్పటిలాగే ఈ షో కి నాగార్జున మరొకసారి హోస్ట్గా వ్యవహరించబోతున్నారు. పైగా ఆయన ఈ సీజన్ కోసం రూ.35 నుండి రూ.40 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకోబోతున్నట్లు సమాచారం . ఏది ఏమైనా ఈ బిగ్ బాస్ సీజన్ 10 లోకి వెళ్ళబోయే కంటెస్టెంట్స్ జాబితా రోజుకో లిస్టు వైరల్ అవుతోంది. ఇక తుది వివరాలు తెలియాలి అంటే సెప్టెంబర్ 6న గ్రాండ్గా ఎపిసోడ్ లాంచ్ అయ్యేవరకు ఎదురు చూడాల్సిందే.

## దశాబ్దాల ప్రయాణం.. జీ.వీ. నారాయణరావు మరణంపై చిరంజీవి ఎమోషనల్ కామెంట్స్!




టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవితో ఎంతోమంది సీనియర్ నటులకు మంచి అనుబంధమున్న విషయం తెలిసిందే. అయితే ఆ అనుబంధాన్ని ఆయన దశాబ్దాల తరబడి కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే అలాంటి అనుబంధం ఒక్కసారిగా తెగిపోతే.. ఆ క్షణం వర్ణనాతీతం ..ఇప్పుడు అదే క్షణాలు తన మనసులో తనను దుఃఖానికి గురిచేస్తున్నాయి అంటూ మెగాస్టార్ చిరంజీవి చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఐదు దశాబ్దాల ప్రయాణం మాది – చిరంజీవి మెగాస్టార్ చిరంజీవి ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ప్రముఖ సీనియర్ నటుడు జీవీ నారాయణరావుతో ఆయనకు పరిచయం ఏర్పడింది . 1977లో మొదలైన పరిచయం ఇప్పటికీ కొనసాగుతూ ఉండడం గమనార్హం . అలాంటి జీవి నారాయణ రావు అనారోగ్య సమస్యలతో తుది శ్వాస విడిచారు. నారాయణ రావు మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్న మెగాస్టార్ చిరంజీవి ఎమోషనల్ అవుతూ ఆయనతో పనిచేసిన రోజులను, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జీవీ నారాయణ రావు అంత్యక్రియలలో చిరంజీవి ఎమోషనల్.. జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానంలో ఆగస్టు 27న పలువురు ప్రముఖులు , కుటుంబ సభ్యుల సమక్షంలో జీవీ నారాయణ రావు అంత్యక్రియలు ముగిసాయి. ఈ అంత్యక్రియలలో పాల్గొన్న చిరంజీవి కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. "నా ఆత్మీయ మిత్రుడు జీవీ నారాయణరావు ఇక లేరనే వార్త నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. నటుడిగా, నిర్మాత గానే కాకుండా వ్యక్తిగతంగా మా మధ్య ఎంతో ఆత్మీయమైన అనుబంధం ఉంది. నేను నటించిన దేవాంతకుడు, యముడికి మొగుడు చిత్రాలకు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. ముఖ్యంగా ఈ సినిమాలకు పనిచేస్తున్న రోజుల్లో ఎన్నో మధురమైన జ్ఞాపకాలు మాకు మిగిలాయి. జీవి నారాయణరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జీ.వీ.నారాయణ కుటుంబ సభ్యులు కూడా నా కుటుంబ సభ్యులే. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అంటూ చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. జీవి నారాయణరావు కెరియర్.. 1976లో అంతులేని కథ అనే చిత్రంతో వెండితెరకు పరిచయమయ్యారు జీవి నారాయణరావు. ఈ చిత్రానికి కే బాలచందర్ దర్శకత్వం వహించారు. నటుడుగానే కాకుండా నిర్మాతగా కూడా మంచి పేరు సొంతం చేసుకున్నారు. ఇకపోతే చిరంజీవి నటించిన చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించడమే కాకుండా చిరంజీవి నటించిన గ్యాంగ్ లీడర్, హిట్లర్ వంటి సినిమాలలో జీవి నారాయణరావు నటించారు కూడా. ఈయన పలు టెలివిజన్ సీరియల్స్ లో కూడా తన విలక్షణమైన నటనతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఏదేమైనా టాలీవుడ్ సినీ పరిశ్రమ నారాయణరావు లాంటి ఒక మంచి నటుడిని, నిర్మాతను కోల్పోయిందని.. పలువురు సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## రక్షాబంధన్ స్పెషల్.. తోబుట్టులతో సెలబ్రిటీస్!

సినిమా ఇండస్ట్రీలో ఎంతోమంది సెలబ్రిటీలుగా కొనసాగుతున్నప్పటికీ.. రక్తసంబంధం వద్దకు వచ్చేసరికి వారంతా మామూలు మనుషులే.. ముఖ్యంగా మదర్స్ డే, ఫాదర్స్ డే ఎలా అయితే తమ తల్లిదండ్రులతో సెలబ్రేట్ చేసుకుంటారో.. ఇక రక్షాబంధన్ కూడా అంతకుమించి అనే చెప్పాలి. తోబుట్టులతో రక్షాబంధన్ జరుపుకుంటూ ఆ విషయాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ముఖ్యంగా సెలబ్రిటీలు పేరుకే సినిమా సెలబ్రిటీలైనా.. తమ తోబుట్టువుల వద్దకు వచ్చేసరికి ఎప్పటిలాగే టామ్ అండ్ జెర్రీ రేంజ్ లో గొడవ పడుతూ.. ప్రాణ స్నేహితులుగా మారుతారు. ఏదైనా సరే ఓపెన్ గా షేర్ చేసుకునే ఏకైక మిత్రుడు తోబుట్టువు అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా సమయం వచ్చినప్పుడు ఆ ఆప్యాయతను బయటపెడుతూ ఉంటారు.. ఇకపోతే నేడు రక్షాబంధన్ కావడంతో ఈ సందర్భంగా పలువురు సెలబ్రిటీలు తోబుట్టువులతో జరుపుకున్న రక్షాబంధన్ ఫోటోలను వారితో ఉన్న మమకారాన్ని పంచుకుంటున్నారు. ాశ్రీంశీ =ము౦ – లెజెండ్రీ సింగర్ ఎం.ఎస్.సుబ్బలక్ష్మి బయోపిక్ లో స్టార్ హీరోయిన్.. పూర్తి వివరాలు ఇవే! రక్షాబంధన్ స్పెషల్.. మహేష్ బాబుతో మంజుల స్పెషల్ పిక్.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తోబుట్టువులు అనగానే మొదటగా గుర్తొచ్చే పేరు మహేష్ బాబు, ఘట్టమనేని మంజుల. ఇద్దరూ సెలబ్రిటీలే అయినా సమయం సందర్భం వచ్చినప్పుడు మాత్రమే ఒకరితో ఒకరు అనుబంధాన్ని పంచుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే నేడు రక్షాబంధన్ కావడంతో ఈ సందర్భంగా ఘట్టమనేని మంజుల తన సోదరుడు మహేష్ బాబుతో ఉన్న ఒక స్పెషల్ పిక్ ని షేర్ చేస్తూ.. ఒక సుదీర్ఘ పోస్టు పంచుకుంది. "మన తోబుట్టువులతో మనం పంచుకునే బంధంలో ఎంతో అమూల్యమైన విషయం ఉంది. మనం పుట్టినప్పటి నుండి మనలోని ప్రతి దశలో, ప్రతిరూపంలో వాళ్లకు మనం ఏంటో తెలుసు.. మనం మంచిగా ఉన్నప్పుడు, చెడుగా ఉన్నప్పుడు వాళ్లు మనల్ని చూశారు. ముఖ్యంగా మన గురించి పూర్తిగా తెలిసిన వాళ్ళు అయినా కూడా మనం ఎలా ఉన్నామో అలాగే ప్రేమిస్తారు. అంగీకరిస్తారు కూడా.. ఒక తోబుట్టువులా మిమ్మల్ని మరెవరు అర్థం చేసుకోలేరని నేను అనుకుంటున్నాను. అన్నాచెల్లెళ్ల మధ్య బంధంలో ఒక ప్రత్యేకమైన బంధం ఉంది.. ఎంతో చరిత్ర , ఎన్నో జ్ఞాపకాలు, ఎల్లప్పుడూ తోడుగా ఉండే ప్రేమ ఈరోజు నా సోదరుడికి, మేము పుట్టిన ఈ అందమైన బంధానికి ప్రత్యేకంగా కృతజ్ఞతతో ఉన్నాను. జీవితంలో అత్యంత విలువైన బహుమతులలో ఇది కూడా ఒకటి. అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు అంటూ తన సోదరుడు మహేష్ బాబుతో తనకున్న బంధాన్ని ఈ విధంగా పోస్ట్ పెట్టింది ఘట్టమనేని మంజుల. వరుణ్ తేజ్ – నిహారిక: టాలీవుడ్ లో క్యూట్ అన్నా చెల్లెలు అనగానే వెంటనే గుర్తొచ్చే వారు వరుణ్ తేజ్ – నిహారిక . ఇద్దరు తమ చిన్ననాటి గొడవలను బహిరంగంగా గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా టామ్ అండ్ జెర్రీలా ఉండే వారిద్దరి మధ్య బంధం తర్వాత ప్రాణ స్నేహితులుగా మారిందని చెప్పుకొచ్చారు. అంతేకాదు నిహారిక నిర్మిస్తున్న చిత్రాలలో వరుణ్ తేజ్ నటిస్తూ.. బిజినెస్ పార్టనర్లు కూడా అయిపోయారు. ఇక నిహారికతో తనకున్న బంధాన్ని వరుణ్ తేజ్ ఒక ఇంటర్వ్యూలో తెలుపుతూ.." మేమిద్దరం ఒకప్పుడు చాలా గొడవ పడే వాళ్ళం. కానీ పెద్దయ్యాక అంతా మారిపోయింది . ఎప్పుడు ఏది జరిగినా.. స్వేచ్ఛగా చెప్పుకొనే నా అత్యంత సన్నిహిత స్నేహితులలో నిహారిక ఒకరు. నేను ఆమెతో ఏదైనా పంచుకోగలను" అంటూ తెలిపారు నితిన్ – నికితా రెడ్డి.. తోబుట్టువులైన వీరిద్దరూ అటు కెరియర్ లో కూడా భాగస్వాములుగా మారారు. ముఖ్యంగా నితిన్ హీరోగా నటించిన ఇష్క్ , గుండెజారి గల్లంతయ్యిందే, చిన్నదాన నీకోసం వంటి చిత్రాలకు తన సొంత బ్యానర్ పై నిర్మాతగా వ్యవహరించింది నికితా రెడ్డి. రామ్ చరణ్ – సుస్మిత: ఇక టాలీవుడ్ లో అన్నా చెల్లెలుగా అందరినీ ఆకట్టుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న వారిలో రామ్ చరణ్ , సుస్మిత కూడా ఒకరు. సుస్మిత ఎప్పటికప్పుడు తన సోదరుడు రామ్ చరణ్ పై తన ప్రేమను వలకబోస్తూ ఉంటుంది. "మేము తోబుట్టువులం అవ్వడమే కాకుండా చరణ్ ,నేను మంచి స్నేహితులం. ఎక్కువగా కలిసి తిరుగుతాం . కలిసి పని చేస్తాం.. ముఖ్యంగా నేనేం చెప్పాలనుకుంటున్నానో అతడు సులభంగా అర్థం చేసుకుంటాడు" అంటూ తన సోదరుడిపై తనకున్న ప్రేమను వలకబోసింది.




## లైన్ లో కనిపించని భాగ్యశ్రీ బోర్సే!



అతి తక్కువ సమయంలోనే భారీ క్రేజ్ సంపాదించుకున్న కథానాయికలలో భాగ్యశ్రీ బోర్సే ఒకరు. గ్లామర్ ..నటనతో తొలి సినిమా నుంచే ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన భామ, ఒకానొక దశలో వరుస అవకాశాలతో ఎంతో బిజీగా కనిపించింది. అంతకుముందు ఒక సినిమా సెట్స్పై ఉండగానే మరొక క్రేజీ ప్రాజెక్ట్ చేతిలో ఉండేది. అయితే ప్రస్తుతం టాలీవుడ్ లైనప్లో భాగ్యశ్రీ పేరు పెద్దగా వినిపించకపోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల విడుదలైన –లెనిన్– చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా అందులో భాగ్యశ్రీ నటనకు మంచి మార్కులే పడ్డాయి. సినిమా విజయం సాధించిన తర్వాత సాధారణంగా కథానాయికలకు కొత్త ఆఫర్ల వరద పారుతుంటుంది. కానీ –లెనిన్– తెచ్చిన పాజిటివ్ వైబ్ తర్వాత కూడా భాగ్యశ్రీకి తెలుగులో కొత్తగా పెద్దగా అవకాశాలు రాకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆమె తదుపరి తెలుగు ప్రాజెక్ట్ గురించిన అధికారిక ప్రకటన ఏదీ ఇప్పటివరకు వెలువడలేదు. ప్రస్తుతం భాగ్య శ్రీ చేతిలో ఉన్న ఏకైక ప్రాజెక్ట్ కోలీవుడ్కు చెందిన –సేయాన్– మాత్రమే. తమిళ్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అమ్మడు చాలా ఆశలు పెట్టుకుంది. అధికారికంగా ఆమె ఖాతాలో ఉన్నది ఒక్క ప్రాజెక్టే కావడంతో టాలీవుడ్ నుంచి ఆమెకు సరైన ఆఫర్లు రావడం లేదా లేక ఆమె స్వయంగా పాత్రల ఎంపికలో జాగ్రత్త వహిస్తోందా? ఈ క్రమంలో వచ్చిన సినిమాలను తిరస్కరిస్తోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సినీ పరిశ్రమలో సక్సెస్ ఎంత ముఖ్యమో? దాన్ని నిలబెట్టుకోవడానికి సరైన ప్లానింగ్ ప్రాజెక్ట్ల ఎంపిక అంతకంటే ముఖ్యం. –లెనిన్– సక్సెస్ సాధించినప్పటికీ దాన్ని కెరీర్ వేగానికి అనుకూలంగా మలచుకోవడంలో భాగ్యశ్రీ కొంత నెమ్మదించినట్లే కనిపిస్తోంది. టాలీవుడ్లో కొత్త భామల నుంచి పోటీ తీవ్రంగా ఉండటంతో ఒకసారి గ్యాప్ వస్తే మళ్లీ రేసులోకి రావడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే భాగ్యశ్రీ బోర్సే తదుపరి సినిమాల విషయంలో తొందర పడకుండా పవర్ఫుల్ , ప్రాధాన్యత ఉన్న పాత్రలకే ప్రాధాన్యమివ్వాలని భావిస్తున్నట్లు వినబడుతోంది. విభిన్నమైన కథాంశాలతో వచ్చే ప్రాజెక్ట్ల కోసమే అమ్మడు వేచి చూస్తోందని.. త్వరలోనే ఓ పెద్ద ప్రాజెక్ట్తో తెలుగు ప్రేక్షకులను పలకరించే అవకాశం ఉందని అభిమానులు బలంగా నమ్ముతున్నారు. మరో విచిత్రం ఏంటంటే? అమ్మడు ఫెయిల్యూర్స్ లో ఉన్న సమయంలోనే ఎక్కువ అవకాశాలు వచ్చేవి. విజయాలు లేకపోయినా? కొత్త ఛాన్సులు ఎలా అందుకుంటుందనే ఆశ్చర్యం సర్వత్రా వ్యక్తమయ్యేది. కానీ లెనిన్ లాంటి యావరేజ్ హిట్ ఉన్నా? అమ్మడి ఖాతాలో టాలీవుడ్ నుంచి కొత్త ఛాన్సులు రకపోవడమే వింతగా ఉంది. మరి ఈ గట్టు ఎప్పుడు వీడుతుందో చూడాలి.

## హీరోయిన్ కి ఓనం సెలవు ఇవ్వని డైరెక్టర్!




సౌత్ – నార్త్ సినీ పరిశ్రమలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి కళ్యాణి ప్రియదర్శన్. ప్రస్తుతం అమ్మడు వృత్తిగత జీవితంలో బిజీగా గడుపుతున్నారు. కేరళలో అత్యంత వైభవంగా జరుపుకునే సాంప్రదాయ పండుగ ఓనం వేడుకలను ఈసారి అమ్మడు మిస్ కావాల్సి వచ్చింది. పండుగ రోజుల్లో కూడా ఇంటికి దూరంగా ముంబైలో షూటింగ్లో పాల్గొనడంతో అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. వివరాల్లోకి వెళ్తే.. బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణ్వీర్ సింగ్ హీరోగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న తాజా పాన్ ఇండియా చిత్రం –ప్రళయ్–. ఇందులో హీరోయిన్గా కళ్యాణి నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్లో కళ్యాణి ప్రియదర్శన్ పాల్గొంటున్నారు. ముంబైలో జరుగుతున్న షెడ్యూల్ క్యాలెండర్ ప్రకారం ప్లాన్ చేయబడటంతో పండుగ సెలవులను సైతం పక్కన పెట్టి అమ్మడు ప్రాజెక్ట్కు పూర్తి సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రతిఏటా కుటుంబంతో కలిసి ఘనంగా ఆస్వాదించే ఓనం సద్య విందును ఈసారి తాను కోల్పోయానని కళ్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి దూరంగా ఉంటూ పండుగను మిస్ అవుతున్నా? అద్భుతమైన ప్రాజెక్ట్లో భాగం కావడం పట్ల సంతృప్తిగా ఉన్నానని తెలిపారు. సెట్స్లో తోటి నటీనటులు, చిత్ర యూనిట్ సభ్యులు కలిసి తనకు చిన్నపాటి సెలబ్రేషన్స్ నిర్వహించడంతో సంతోషం వ్యక్తం చేశారు. దర్శకుడు రణ్వీర్ సింగ్ – చిత్ర బృందంతో కలిసి పనిచేసే అవకాశం రావడం తన కెరీర్లోనే ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. –ప్రళయ్– చిత్రం అత్యంత భారీ బడ్జెట్తో హై–ఓల్టేజ్ యాక్షన్ భావోద్వేగాలతో కూడిన కథాంశంతో తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఈ సినిమాతో కళ్యాణి బాలీవుడ్లో మరింత బలమైన స్థానాన్ని సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.వరుస క్రేజీ ప్రాజెక్ట్లతో దూసుకుపోతున్న కళ్యాణి ప్రియదర్శన్ సినిమాల కోసం వ్యక్తిగత జీవితంలోని పండు గలను, వేడుకలను సైతం త్యాగం చేయడానికి వెనుకాడటం లేదనేది దీనిబట్టి స్పష్టమవుతోంది. నటిగా కళ్యాణి చూపుతున్న అంకితభావం .. శ్రద్ధ చిత్ర పరిశ్రమలో అందరి ప్రశంసలను అందుకుంటోంది. కళ్యాణి కెరీర్ గ్రాఫ్ ప్రస్తుతం అద్భుతమైన వేగంతో ముందుకు సాగుతోంది. మొత్తానికి ఓనం పండుగ మిస్ అయినా? రణ్వీర్ సింగ్తో కలిసి –ప్రళయ్– షూటింగ్ డేస్ ను అస్వాదిస్తోంది. పండగలు ఏడాదికి ఒకసారి వస్తుంది. కానీ ఒకసారి సినిమా ఛాన్స్ మిస్ అయితే అదే హీరోతో మళ్లీ ఛాన్స్ రావడం అంత సులభం కాదు. అలా జరగాలంటే తానో పెద్ద స్టార్ కావాలి. నయనతార రేంజ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నప్పుడు వచ్చిన అవకాశాలను వదులుకున్నా? మళ్లీ మళ్లీ దర్శక, నిర్మాతలు వెంట పడేది. ఆ రేంజ్ సక్సెస్ వచ్చే వరకూ జీవితంలో కొన్ని త్యాగాలు తప్పవు.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Penguin India Drops Sonia Gandhi Memoir Over Editorial Dispute




Penguin Random House India has decided not to publish Congress leader Sonia Gandhi's memoir Belonging: A Journey of Love following a disagreement with the author over proposed editorial changes and deletions in parts of the manuscript, according to The Indian Express. Gandhi reportedly rejected the changes sought by the publisher, leading Penguin India to withdraw from the project. With Penguin India no longer publishing the book in India, several publishers are reportedly interested in acquiring its Indian rights. HarperCollins India is said to be close to finalising an agreement to publish and distribute the memoir in the country. The development is not expected to affect the book's international release, which remains scheduled for November 10, 2026.

The memoir was announced by Alfred A. Knopf, a US-based imprint of Penguin Random House, which has planned an initial print run of 100,000 copies. The book is expected to offer a personal account of Gandhi's life, tracing her childhood in post-war Italy, her move to England and her meeting with Rajiv Gandhi while studying in Cambridge. 'Belonging' is expected to cover her marriage to Rajiv Gandhi, her years with the Nehru-Gandhi family, the assassinations of Indira Gandhi and Rajiv Gandhi, and her eventual entry into politics. It is also expected to address her decision to decline the prime minister's post after the Congress-led United Progressive Alliance won the 2004 Lok Sabha election. In the publisher's announcement, Gandhi said the memoir would present her perspective on her family's motivations, actions and human failings, as well as the social and political changes she witnessed during six decades in India. She has described writing the book as a departure from the privacy she had maintained for decades. The development comes amid growing interest in the memoir, with Rahul Gandhi and Priyanka Gandhi Vadra also recently reflecting publicly on their mother's life and the forthcoming book.

## Two Men Detained for Stealing Gold Earrings from Flood Victim's Body



Two men were detained for allegedly removing gold earrings from the body of a flood victim who had washed ashore after being swept downstream by floodwaters. According to reports, the deceased had been swept downstream into the Narayani River following the floods. The two men allegedly removed the gold earrings from the victim's body. Nepal Police shared a video of the incident on X. According to the reports, 472 people were killed in the catastrophic flash floods in a border area of China and Nepal and left more than 1,500 people missing as of Friday morning. Many have been rescued, with some of the injured taken to hospitals in Kathmandu.

## 5 Killed, 12 Injured As Sleeper Bus Crashes In Madhya Pradesh

Five people were killed and 12 sustained injuries after a speeding sleeper bus crashed into the safety wall of a bridge in Madhya Pradesh's Rajgarh district on Friday morning, police said.The accident occurred around 7 am on the Bhopal bypass bridge in Biaora, an official said. He said that the bus was on its way to Indore from Kanpur, Uttar Pradesh, and it lost control and crashed into the safety wall while negotiating a bend on the bridge. Police arrived at the scene and shifted the injured to the Civil Hospital in Biaora, from where four critically injured victims were referred to Bhopal for treatment. Rajgarh Superintendent of Police Amit Tolani said that five people, including a policeman, were killed in the accident, while 12 others, including two women, were injured. He said the windows shattered due to the impact of the crash, causing passengers in the upper sleeper berths to fall out of the bus. The deceased include Ravi KP (45), a police inspector from Bengaluru; Vikas Shukla (29), a bus driver from Fatehpur, Uttar Pradesh; Belal Ali (23) of Gopalganj, Bihar; Guddu Kushwaha from Sitapur, Uttar Pradesh; and Jyotiradit Singh from Vijayawada. Prima facie, the bus's overspeeding appears to have caused the accident, the official added.

## UK Offers Funds, Emergency Responders to Nepal After Flash Floods



London: The UK has offered 5 million pounds and emergency responders to Nepal after flash floods in the country claimed hundreds of lives and left over a thousand missing, including around 33 British nationals. British Prime Minister Andy Burnham on Thursday described the scenes emerging from the region as "devastating" and urged British nationals caught up in the crisis to follow guidance from the local authorities. He said immediate action already taken by the UK includes deploying consular support staff to the impacted area to facilitate round-the-clock support for British nationals. "It's a devastating picture that is emerging from what has happened in Nepal," Burnham told reporters during a visit to South Wales. "An offer has been made of emergency responders to head to the region, but that's obviously a matter for the Nepalese government. But also we've offered 5 million pounds to help with that response effort.

"Obviously, there are a number of British nationals who currently are thought to be missing and we'll be providing all the support we can to their families in what is a very distressing and devastating situation," he said. King Charles III and Queen Camilla said they were "heartbroken" to hear of the devastating flooding and expressed their "profound sympathy" with all those who have lost their loved ones and those awaiting anxiously for news of friends and relations.

"Many in the United Kingdom have strong, deep and personal ties to this part of the world," the royals said in a statement. "Our hearts go out also to the families of all the police and Armed Forces personnel who lost their lives while carrying out their courageous duty in the service of others and we give our deepest thanks to those who have responded so selflessly in undertaking rescue efforts.

"Our special thoughts and prayers remain with all those affected and, as always, the United Kingdom stands ready to help support those in need," they stated. The Prince and Princess of Wales, William and Catherine, also expressed their heartbreak at the "shocking" scale of the devastation. "We are thinking of everyone caught up in this terrible disaster. Our thoughts are especially with the families facing an unbearable wait for news and with the communities confronting such immense loss. "We are incredibly grateful to all those working in such dangerous conditions to rescue people and support those affected," they stated. The UK Foreign, Commonwealth and Development Office (FCDO) said it is looking to provide humanitarian support following a request by the Nepali government for food, shelter and health services. However, it indicated that comprehensive humanitarian assessments are likely to take some time due to the scale of the damage. "I spoke to the Nepali Foreign Minister Shisir Khanal this morning [Thursday] and expressed Britain's solidarity and deepest condolences for the disaster that has occurred," said Foreign Secretary Ed Miliband. "I thanked him for the efforts of the Nepali government in support of British nationals in the area. I also offered financial, search and rescue and other help to aid the disaster response. Above all, I told him we will do everything we can to help Nepal in its hour of need," he said. The Foreign Office said it is engaging with development partners, donors and international allies on a coordinated response activity in the region following the natural disaster, which caused massive landslides on Wednesday. Global funds, to which the UK contributes, are said to be already disbursing funds to support the humanitarian response, such as the IFRC Disaster Relief Emergency Fund. Flash floods on the Nepal-Tibet border caused rivers to burst their banks and covered populated areas in thick mud, burying houses and creating difficult conditions for rescuers. The Nepal Centre for Disaster Management has described the scene as being like a "tsunami from the sky" and that villages have been "completely wiped out.

## Second ATM Robbery in Chennai Suburbs Within 3 Days, Rs 12 Lakh Stolen

As Preferred Source Chennai: In the second ATM robbery within three days in Chennai suburbs, an unidentified gang broke open a private bank ATM machine and took away Rs. 12 lakh. On Monday morning, a gang had stolen Rs. 9 lakh from an ICICI ATM at Somangalam and the modus operandi was the same. On Thursday, a gang stole Rs. 12 lakh from another private bank ATM in Gummidipoondi in Thiruvallur district. The ATM centres of Axis Bank and Indian Overseas Bank are located in adjacent buildings on the bypass road in Gummidipoondi. When a customer visited the Axis Bank ATM to withdraw cash, he found the machine damaged and alerted the police.

Police said the robbers had used a welding machine to break open the ATM and take away the cash. They had also sprayed a chemical on the CCTV cameras before stealing the money. In Somangalam also, the robbers had done the same thing. According to the bank management, Rs. 12 lakh was loaded into the ATM on Tuesday. The gang also tried to break open the nearby Indian Overseas Bank ATM, but failed. The SIPCOT police have formed a special team and started a search to trace the gang.

## Even Sugar Price Hike Can't Curb Our Sweet Cravings



Chennai: With people gearing up to celebrate Krishna Jayanthi, Ganesh Chaturthi, Dasara and Deepavali in the coming months, rising sugar prices have left mothers worried. Every festival, big or small, is incomplete without preparing payasam or sweet Pongal or Kesari at homes across Tamil Nadu. A few decades ago, sweets were prepared at home only during festivals or important occasions like weddings.

Now, sweets are made at home or bought on any day, at any time, irrespective of whether it is a festival or not. Post-Covid, a large number of women have become food entrepreneurs, catering to the sweet tooth of Chennaiites. Their posters and menus are widely shared and forwarded across various groups of friends, relatives and colleagues. While most of them stick to traditional sweets, others prepare millet-based and sugar-free sweets, catering to health-conscious consumers. At the same time, people have also become increasingly aware of the health problems associated with excessive sugar consumption. While alternatives such as jaggery and brown sugar are preferred by many, the love for sugar remains unabated.

Dry fruits have become a popular alternative to traditional sweet boxes as gifts during Deepavali. This columnist usually requests her guests not to buy sweets when they come visiting. While most of them heed her request and bring fruits instead, a few still arrive with a box of sweets, tempting her taste buds. Sugar prices apart, knowing that frequent consumption of sweets can increase the risk of diabetes and other related health complications, it is in our hands to control our cravings for sweets and exercise restraint, which, of course, is easier said than done.

## Fresh Floods Threaten Nepal After Dam Burst In Tibet



Nepal ordered rescuers searching for survivors of deadly floods to get to safety as it reported a debris dam had burst in Tibet on Friday, bringing risks of new torrents. Emergency teams have recovered 472 bodies after a tsunami-like wall of water and mud crashed down on Wednesday, burying homes, smashing bridges and sweeping away vehicles in both Nepal and Tibet. More than 1,400 people are missing, including trekkers in the Himalayas and scores of Hindu pilgrims to Tibet's sacred snow-capped Mount Kailash.

The US Geological Survey said the disaster -- the deadliest for Nepal since a 2015 earthquake -- was caused by a glacial collapse that triggered a vast flow of icy debris. The deluge of ice and mud also caused huge pools of water to form, with one of these formations bursting on Friday in Tibet in a new threat to emergency workers scouring the region for survivors. Nepali police urged all rescuers to "immediately move to a safe location", saying it had received information that "a water dam has burst again on the Tibetan side". Separately in Tibet, China had earlier Friday paused its rescue operation at the hardest-hit area of Gyirong over the risk of renewed flooding. State broadcaster CCTV reported that a lake formed by immense piles of debris has begun overflowing towards the area that rescue teams were headed. "So all rescue teams have been ordered to stand by in place and wait for further instructions," it said, adding that emergency teams which had earlier accessed the area "have been ordered to withdraw one kilometer".

At a meeting chaired by Chinese President Xi Jinping on Friday, leaders underlined "many hidden dangers of glaciers, ice lakes and geological disasters in the surrounding area" and warned that "rescue is facing great difficulties," Xinhua reported. Tunnel rescue operation - Emergency teams had been racing to retrieve survivors from affected zones, where the widespread devastation mean food and water supplies were running out. The Nepali military had meanwhile located people trapped in the tunnel of Trishuli 3A hydropower project, where they are working to find a way in to retrieve the survivors. "Two helicopters have been dispatched but it is challenging because it is tough to even locate the entry points of the tunnel," army spokesman Raja Ram Basnet told AFP. Some 350 workers and residents have been brought to safety from the site, he added, but efforts were ongoing to extract more than 100 people trapped in the same area. Workers rescued from other dam projects along the Trishuli valley described a disaster that unfolded with terrifying speed. Worker Buddha Tamang said he survived only because he was inside a tunnel at the dam where he worked when the flood struck -- but he had managed to get out and reach help. "I survived as I was in the tunnel," said Tamang, who was airlifted on Thursday after being marooned for more than 24 hours. "The senior officers working on the other side, they were all swept away."

